

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

"చంద్రబాబునాయుడు అనే నేను.. మన రాష్ట్ర ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నాను. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్తుకు గ్యారెంటీలోని వాగ్దానాలను ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి పునరంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2730.3** కి.మీ.

1-9-2023 నడిచిన దూరం: **20.3** కి.మీ.

# ఆర్-5 జోన్‌పై జగన్ ప్రభుత్వానికి సుప్రీంలో చుక్కెదురు

## హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ

## తదుపరి విచారణ నవంబర్‌లో



న్యూఢిల్లీ: ఎన్నికల ప్రయోజనాల కోసం రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు కుట్ర పన్నిన జగన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. సీఆర్‌డీఏ చట్టం, అమరావతి ప్రాంత రైతులు ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం, మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా హడావుడిగా చట్టరీత్యా చెల్లదని తెలిసీ జగన్‌రెడ్డి ఈ ఇళ్ల నిర్మాణానికి పూనుకున్నారు. జగన్ కుట్రలను గతంలో హైకోర్టు స్టే ఉత్తర్వులతో అడ్డుకుంది. దీనిపై జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లగా, అక్కడా ఎదురుదెబ్బ తగిలింది. ఆర్-5 జోన్‌పై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై లోతుగా విచారించాల్సి ఉందంటూ విచారణను నవంబర్‌కు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఆర్-5 జోన్ వ్యవహారానికి, రాజధాని అంశానికి సంబంధం ఉందా అని ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనలు వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది అని కోర్టుకు వివరించారు.

- మిగతా 2లో..

# జగన్ పాలనలో రోడ్లు ఇలా!

**రోడ్డుపై వరినాట్లు వేసిన యువనేత లోకేష్ ◆ రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై వినూత్న నిరసన**

రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన రోడ్ల దుస్థితిని నిరసిస్తూ యువనేత నారా లోకేష్ వినూత్న నిరసన చేపట్టారు. గోపాలపురం నియోజకవర్గం చీపురుగూడెంలో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో నీళ్లు నిలచి అధ్వాన్నంగా ఉన్న రోడ్డు కన్పించింది. రోడ్ల దుస్థితిని వివరిస్తూ యువనేత లోకేష్ రహదారిపై వరినారు నాటారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో రోడ్లన్నీ దుర్భరంగా తయారయ్యాయి. గత నాలుగేళ్లుగా కాంట్రాక్టర్లకు 1.30లక్షల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టారు. దివాలాకోరు ముఖ్యమంత్రి ముఖంచూసి రోడ్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా 25వేల కి.మీ.ల సిమెంటు రోడ్లు వేశాం.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేకుండాపోయింది. రోడ్లకోసం అంతర్జాతీయ సంస్థలనుంచి తెచ్చిన నిధులను కూడా జగన్ దారిమళ్లించారు. టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పాడైపోయిన రోడ్లన్నింటినీ పునర్నిర్మిస్తాం.



లోపలి పేజీల్లో..


ఒకే దేశం-ఒకే ఎన్నికలుపై రామ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ 7

ప్రత్యేక హోదాపై ప్రజలకు జగన్ నమ్మకద్రోహం: యనమల 7

గెలుపు కోసం దొంగఓట్లనే నమ్ముకున్న జగన్ రెడ్డి: శ్రావణ్‌కుమార్ 8

జేపీ వెంచర్స్ చూపించిన తప్పుడు లెక్కలపై పెద్దిరెడ్డి ఏం చెబుతారు: పట్టాభి 9

లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగానే పోటీ: ఇండియా కూటమి 15


విశాఖ ఎయిర్‌పోర్టులో

# అయ్యన్న అరెస్ట్

- వాహనంలో తీసుకెళ్లిన పోలీసులు, 41ఏ నోటీసులు ఇచ్చి విడుదల
- ఫోన్‌లో పరామర్శించిన పార్టీ అధినేత చంద్రబాబు

2

సూర్యుడిపై పరిశోధనలకు

# నేడు ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం

8

చైతన్యరథం

# విశాఖ ఎయిర్‌పోర్టులో అయ్యన్న అరెస్ట్

విశాఖపట్నం: తెదేపా సీనియర్ నేత,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడిని పోలీసులు విశాఖపట్నంలో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి ఎయిరిండియా విమానంలో విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయన్ను కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు మఫ్టీలో వచ్చి వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారు. అనంతరం తాళ్లపాలెం వద్ద 41ఏ నోటీసులు ఇచ్చి అయ్యన్నను విడిచిపెట్టారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో భాగంగా ఇటీవల ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలో నిర్వహించిన సభలో చేసిన వ్యాఖ్యలపై పలువురు తెదేపా నేతలపై కేసు నమోదైంది. వైకాపాకు చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఫిర్యాదుతో అయ్యన్నపాత్రుడుపై 153ఏ, 354ఏ1(4), 504, 505(2), 500 ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖలోని స్థానిక పోలీసులకు సమాచారం లేకుండానే ఎయిర్ పోర్టు నుంచి అయ్యన్నను తీసుకెళ్లి ఆ తర్వాత విడుదల చేశారు.అరెస్ట్‌పై అయ్యన్న మాట్లాడుతూ.. విశాఖ ఎయిర్పో ర్టుకు రాగానే హనుమాన్ జంక్షన్ నుంచి వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకున్నా రన్నారు. ఇటీవల గన్నవరం సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై అదుపులోకి తీసుకుంటు న్నామని పోలీసులు చెప్పి విశాఖ నుంచి తాళ్లపాలెం వరకు తీసుకువచ్చారన్నారు. పైనుంచి పోలీసులకు ఫోన్ రావడంతో 41- ఏ నోటీస్ ఇచ్చి పది రోజులలో వచ్చి వివరణ ఇవ్వాలని చెప్పి వదిలేశారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. పోలీసులు ఎప్పుడు రమ్మన్నా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.



పోలీసులు అరెస్టు చేసుకుంటారా చేసుకోండి.. కొడతారా కొట్టండి... చంపేస్తారా చంపే యండి రాష్ట్రం కోసం చనిపోయేందుకు సిద్ధంగా ఉన్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు చేశారు.

### ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు

అయ్యన్నను విడుదల చేసిన అనంతరం.. ఆయనతో చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు. తాను ధైర్యంగా ఉన్నానని.. జగన్, అసమర్థ ప్రభుత్వాన్ని వదిలేది లేదని అయ్యన్న తేల్చిచెప్పారు. ఫోన్ చేసి పరామర్శించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో తప్పు జరిగితే మాట్లాడతారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

### కక్ష సాధింపునకే అయ్యన్నపై అక్రమ కేసులు: చంద్రబాబు

అమరావతి: తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిపై అక్రమ కేసులు, అరెస్టును టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుణ పరిస్థితులు దాపురించాయి అని చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే అయ్యన్నపై అక్రమ కేసులు, అరెస్టుతో కక్ష సాధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని తూర్పారబట్టే టీసీ నేత అయ్యన్న పై మొదటి నుంచి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు. అయ్యన్న పాత్రుడికి 41 ఏ నోటీసు ఇవ్వడానికే పోలీసులు వచ్చి ఉంటే.... కిడ్నాప్ తరహాలో ఎయిర్ పోర్ట్ నుంచి తీసుకువెళ్లాల్సిన, నిర్బంధించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

ప్రభుత్వంపై అయ్యన్న విమర్శలే నేరమైతే... మంత్రులు, వైసీపీ నేతలు రోజూ చేస్తున్న వ్యాఖ్యలకు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం జైల్లో పెట్టాలని అన్నారు. అసమర్థ, మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారు...ధైర్యం ఉంటే తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలి అని అన్నారు. జగన్ చేస్తున్న తప్పులు, నేరాల్లో ఇలా అక్రమ కేసులు బనాయించడం ద్వారా పోలీసులు భాగస్వాములు అయితే వాళ్లు తీవ్ర మూల్యం చెల్లిస్తారని చంద్రబాబు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.



### నిరంకుశ పాలనకు పరాకాష్ట: అచ్చెన్నాయుడు

అయ్యన్న పాత్రుడి అరెస్ట్ జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు పరాకాష్ట అని టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. గన్నవరం సభలో అయ్యన్న చేసిన వ్యాఖ్యల్లో తప్పే ముందని ప్రశ్నించారు. ప్రజా స్వామ్య మూలాలను జగన్ ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

### అరెస్టులతో మా గొంతులను నొక్కలేవు జగన్: నారా లోకేశ్



టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడుని పోలీసులు అరెస్ట్ చేయడంపై యువ నేత నారా లోకేష్ మండిపడ్డారు. అరెస్టులతో మా గొంతులను నొక్కలేవు జగన్ అని నిప్పులు చెరిగారు. నీ అణచివేతే మా తిరుగుబాటు అనిచెప్పారు.అయ్యన్న పాత్రుడి అరెస్ట్ జగన్ సైకో పాలనకు పరాకాష్ఠ అని దుయ్యబట్టారు.

## ఆర్-5 జోన్‌పై జగన్ ప్రభుత్వానికి సుప్రీంలో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ.. జస్టిస్ జోసెఫ్ ఉత్తర్వుల తర్వాతే హైకోర్టు విచారణ జరిపింది. విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతాం అని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. ఈ మేరకు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ధర్మాసనం., మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ప్రతివాదులు కౌంటరు దాఖలు చేసిన తర్వాత మరో 3 వారాల్లోరిజాయిందర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్‌లో చేపడతామని ధర్మాసనం వెల్లడించింది.

### జగన్ కుట్రను అడ్డుకున్న హైకోర్టు

రాజధాని అమరావతిపై జగన్‌రెడ్డి కుట్రలకు ఆర్-5 జోన్ మరో నిదర్శనం. మాస్టర్‌ప్లాన్‌లో ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించిన ప్రాంతంలో 50వేల మంది బయటి ప్రాంత పేదలకు సెంటు భూమి చొప్పున స్థలాలు ఇచ్చి, వాటిలో ఇళ్లు నిర్మించి, రాజధాని మౌలిక స్వరూపాన్ని దెబ్బతీయాలనేది జగన్ కుట్ర. పేదల పట్ల నిజమైన ప్రేమే ఉంటే రాజధాని అమరావతిలో పేదల కోసం గత చంద్రబాబు ప్రభుత్వం నిర్మించిన 5,000కు పైగా టిడ్కో ఇళ్లను ఇప్పటి వరకు వారికి ఇవ్వకుండా వాటిని శిథిలం చేసిన జగన్, తాను పేదలకు ఇళ్లు కడతానంటుంటే టీడీపీ అడ్డుకుంటోందని కల్లబొల్లి కబుర్లతో నమ్మించే యత్నం చేశాడు.

రాజధాని మాస్టర్‌ప్లాన్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్-3 జోన్‌లో కొంత భూమికేటాయిస్తే, దానిని కాదని,కక్ష పూరిత ధోరణితో కొత్తగా ఆర్-5 జోన్ ఏర్పాటుచేసి, రాజధాని అమరావతి విధ్వంసానికి కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కుట్రలకు రాష్ట్ర హైకోర్టు ఆగస్టు 3వ తేదీన బ్రేక్ వేసింది. ఆర్-5జోన్‌లో పేదల పేరిట ఇళ్ల నిర్మాణాన్ని హడావిడిగా చేపట్టిన ప్రయత్నాలను కోర్టు నిలిపివేసింది. అమరావతికి సంబంధించి సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నపలు పిటీషన్లపై తుది తీర్పులు వచ్చే వరకు ఇళ్ల నిర్మాణం చేపట్టరాదని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చింది. న్యాయమూర్తులు సోమయాజులు, మానవేంద్ర రాయ్, రవినాథ్ తెల్హారితో కూడిన త్రిసభ్య ధర్మాసనం జగన్‌రెడ్డి ప్రభుత్వ అనాలోచిత, బాధ్యతారహిత వైఖరిని తేటతెల్లం చేసింది. ఆర్-5 జోన్‌పై అమరావతి రైతులు సుప్రీంకోర్టుకు పోగా ఉన్నత న్యాయస్థానం పేదలకు భూమి పట్టాలు ఇవ్వడానికి మాత్రమే అనుమతిం చిందని..దీనివలన ఎటువంటి తదుపరి హక్కులైనా రాష్ట్ర హైకోర్టు తుది తీర్పుపై మాత్రమే ఆధారపడి వుంటాయని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసిందని ధర్మాసనం వివరించింది. దీని ప్రకారం ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టటానికి ఎటువంటి అనుమతులు లేవని హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పుకు భిన్నంగా దాదాపు రూ. 2,000కోట్ల ప్రజాధనం ఖర్చుచేసి ఇళ్లను నిర్మిస్తే.. తుది తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఆ దుబారాకు ఎవరు బాధ్యత వహిస్తారని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది.

## పోలీసులా.. వైసీపీ ఏజెంట్లా: అచ్చెన్నాయుడు

- ఇరువర్గాలు కొట్టుకుంటే టీడీపీ నేతలపైనే కేసులు సిగ్గుచేటు
- జగన్ రెడ్డి అరాచకాలకు వంతపాడే పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం

అమరావతి: రాష్ట్రంలో కొందరు పోలీసులు వైసీపీ ఏజెంట్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గత నెల పల్నాడు జిల్లా మాచర్ల పరిధిలోని గొట్టిపాళ్ల గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే ఎక్కువగా గాయపడ్డారు.. అయినా ఇప్పుడు విచారణ పేరుతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని పోలీసులు ఎత్తుకెళ్లడం ఆశ్చర్యం కలిగిస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. అర్ధరాత్రి గోడలు దూకి జనాల్ని ఎత్తుకెళ్లిపోతున్నారు. తెల్లవారుజామున వచ్చి లాక్కుని వెళ్తున్నారు. వచ్చేది పోలీసులో కిడ్నాపర్లో కూడా తెలియని దుస్థితి రాష్ట్రంలో నెలకొంది. గంగలకుంటకు చెందిన గోలసం శ్రీకృష్ణ, మేడబోయిన శ్రీను(మల్లయ్య), మేడబోయిన పిచ్చయ్య, కడియం వెంకటేశ్వర్లను ఎందుకు, ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడా చెప్పకుండా ఎత్తుకెళ్లడం జగన్ రెడ్డి అరాచకానికి నిదర్శనం. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో.. ఈ ఘటనలే ఉదాహరణ. దాడికి గురైన వారికి ఆశ్రయం కల్పించినందుకు అరెస్టులు చేస్తారా? ఇదేం పాలన జగన్ రెడ్డీ? తల్లినీ, చెల్లి రోడ్డున పడేసిన కసాయికి బాధితులకు అండగా నిలవడం తప్పుగానే కనిపిస్తుందేమో. నిన్నటికి నిన్న ఐటీడీపీ కార్యకర్తను అర్ధరాత్రి గోడలు దూకి లాక్కెళ్లి, తర్వాత 41 నోటీసులిచ్చేందుకు అని చెప్పడం పోలీసు వ్యవస్థ ఏస్థాయిలో దిగజారిందో స్పష్టమవుతోంది. జగన్‌రెడ్డి అరాచకాలకు ఏజెంట్లుగా వ్యవహరించే పోలీసులపై న్యాయపోరాటం చేస్తాం. ప్రతి కేసులోనూ ప్రైవేటు కేసు వేస్తాం. అక్రమంగా అదుపులోకి తీసుకున్న టీడీపీ శ్రేణుల్ని వదిలి పెట్టాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



## ఎస్సీ, బీసీ నాయకులంటే జగన్ ప్రభుత్వానికి ఎందుకంత చులకన: వర్ల

- మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
- చంద్రబాబు, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులు ఉండవా
- పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ, అంబటి రాంబాబులపై ఎన్ని కేసులు పెట్టాలి

అమరావతి: ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన నాయకులంటే జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎందుకు అంత చులకన అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపై కృష్ణాజిల్లా పోలీసులు కేసు నమోదుచేసి విశాఖపట్నం విమానాశ్రయంలో అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు, తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులపై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేర్ని నాని, వల్లభనేని వంశీ, కొడాలి నాని, అంబటి రాంబాబు, ఆర్.కే.రోజా చేసిన, చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై కేసులు ఉండవా అని పోలీసు అధికారులను వర్ల ప్రశ్నించారు. పోలీసు అధికారులు రాజకీయ నాయకులందరిని ఒకేలా చూడాలని, ఒకరిని నెత్తికెత్తుకొని మరొకరిని కింద పడేస్తామంటే మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు,ప్రజలకు, అందరికీ చట్టం ఒకేలా ఉండాలన్నారు. చట్టం కొందరికి చుట్టం కాకూడదన్నారు. అలా చూసుకోవలసిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని వర్ల గుర్తుచేశారు. విచిత్రంగా అధికారంలోకి వచ్చిన నాటి నుండి, ఈ ప్రభుత్వం రెండువర్గాల మధ్య వైషమ్యాలు, శత్రుత్వాలు పెంచుతున్నరనే నెపంతో, ఐపీసీ సెక్షన్ 153(ఏ)ను పదే పదే, ప్రతిపక్షాలపై ఉపయోగించి, ఆసెక్షన్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అధికారం శాశ్వతం కాదని, రేపు అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని,తమ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన అధికారులు తగిన



మూల్యం చెల్లిస్తారని వర్ల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, బీసీ కులాలకు సంబంధించిన నాయకులు అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత చులకన భావనో సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వాన్ని దళిత, వెనుకబడిన, పేదవర్గాలు వ్యతిరేకిస్తున్నారని త్వరలో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెపుతారని వర్ల రామయ్య హెచ్చరించారు.

# యువగళం-జనవాణి
# 201 వ రోజు




## 01-09-2023

**ప్రకాశరావుపేట, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం (తూర్పుగోదావరి జిల్లా).**
**చంద్రబాబు అంటేనే బ్రాండ్... అధికారంలోకి రావడంతోనే పరిశ్రమల వరద!**

ఈరోజు పొంగుటూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. 5రోజులపాటు చింతలపూడి, పోలవరం నియోజకర్గ ప్రజలు కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై చూపిన ఆదరాభిమానాలు మరువలేను. నల్లజర్లకు చెందిన గుమ్మళ్ల నాగమణి తమ కష్టాలను చెబుతూ... ఒంటరి మహిళనైన నా వయసు 54సంవత్సరాలు. నేను వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాను. విపరీతమైన వెన్నునొప్పి తరచుగా రావడంతో తాడేపల్లిగూడెంలోని ఓ ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకున్నాను. దీనికి ఆరోగ్యశ్రీ అమలు కాదు, రూ.60వేలు ఖర్చు అవుతుందని చెప్పారు. నాకు అంత ఆర్థిక స్థోమత లేక నొప్పితో బాధ పడుతూనే కూలీ పనులకు వెళ్తున్నా. నేను సంపాదించేది అంతా మందులకే సరిపోతోందని ఆవేదన వ్యక్తంచేసింది. నల్లజర్ల దళితవాడకు చెందిన జయగణేష్ తమ సమస్యను చెబుతూ...మా ప్రాంతంలో సుమారు 200 కుటుంబాలు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నాం. నేటికీ ఒక్కరికి కూడా స్థలాలు ఇవ్వలేదు. మాకు వచ్చే కూలీ డబ్బుల్లో సగం అద్దెకే సరిపోతుందని చెప్పాడు. కొయ్యలగూడెంకు చెందిన శ్రీనివాసరావు తమ కష్టాలు చెబుతూ... కూలీనాలి చేసుకుని బతికే మేము అద్దెలు కట్టలేక మెయిన్ రోడ్డు ప్రక్కన దాదాపు 10 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని తలదాచుకుంటున్నాం. మాకు ఇంటి పట్టాలు ఇచ్చి, ఇంతవరకు స్థలం చూపలేదు. వివాదంలో ఉన్న స్థలాన్ని కేటాయించి తీరని అన్యాయం చేశారని చెప్పాడు. రాష్ట్రంలో పేదలకు పనికిరాని స్థలాలను కేటాయించి వైసిపి దొంగలు రూ.7వేల కోట్లు దోచుకున్నారు. మరికొద్దినెలల్లో రాబోయే టిడిపి ప్రభుత్వం ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తుంది.

పాదయాత్ర దారిలో టి.నర్సాపురానికి చెందిన వీరేశలింగం తమ ఇబ్బందులను చెబుతూ... 2018లో మా అబ్బాయి అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా యుకె వెళ్లాడు. ఎన్నికలప్పుడు టీడీపీ ప్రభుత్వం రూ.10లక్షలు ఇస్తోంది, మేము వస్తే రూ.20లక్షలు ఇస్తామని జగన్ చెప్పాడు. వైసిపి ప్రభుత్వం వచ్చాక నిధులు ఆపేశారు. దీంతో ఎకరం పొలం అమ్మి ఫీజులు కట్టాల్సి వచ్చిందని తెలిపాడు. జగన్నాథపురానికి చెందిన జగదీష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎటువంటి ఉపాధి అవకాశాలు లేవు. మీరు తెచ్చిన పరిశ్రమలు ఒక్కొక్కటిగా వెళ్లిపోతున్నాయి. ఇప్పటి పరిస్థితులను చూశాక మళ్లీ మీరు వచ్చినా పెట్టుబడిదారులు ముందుకు వస్తారా అన్న సందేహం వ్యక్తంచేశాడు. జగన్ చేసిన విధ్వంసం చూసిన ఎవరికైనా సోదరుడు జగదీష్ లాగానే అనుమానం రావడం సహజమే. అయితే 2014లో కనీసం రాజధాని కూడాలేని రాష్ట్రాన్ని రేయింబవళ్లు శ్రమించి అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపిన దార్శనికుడు చంద్రబాబునాయుడు. ఆయనకున్న ప్రత్యేక బ్రాండ్‌తో అధికారంలోకి వచ్చిన కొద్దినెలల్లో పరిశ్రమలు వరదలా వస్తాయి. ఇందులో ఎటువంటి డౌటు అవసరం లేదు.

నల్లజర్లలో గీతకార్మికులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. తెలిగిచర్లకు చెందిన విజయకుమార్ మాట్లాడుతూ...కల్లుగీత వృత్తి ప్రమాదకరమైంది. జనవరి నుండి జులై వరకు పని ఉంటుంది. మిగతా సమయంలో కొబ్బరి కోతలకు వెళ్తున్నాం. ప్రమాదానికి గురైన సమయంలో బీమా పరిహారం కూడా అందడం లేదని వాపోయాడు. పాండురంగ మాట్లాడుతూ... గీత కార్మికులు ప్రమాదాల్లో మరణించినపుడు కుటుంబాలు రోడ్డున పడకుండా చంద్రబాబు బీమా ప్రవేశపెట్టారు. గీత కార్మికులకు రూ.10లక్షల బీమా పరిహారం అందించాలని కోరాడు. కొయ్యలగూడెంకు చెందిన గడ్డియ్యగౌడ్ మాట్లాడుతూ...20 ఏళ్ల నుండి రోడ్లపై కల్లు అమ్ముకుంటున్నాం. పొలాల ఎదురుగా కల్లు అమ్మొద్దని రైతులు అభ్యంతరం చెబుతున్నారు. మేము కల్లు అమ్ముకోవడానికి ప్రభుత్వమే స్థలం చూపించాలన్నాడు. పాయరాజు మాట్లాడుతూ...తాటిచెట్లు నరకకుండా చట్టం తీసుకురావాలి. 8 నెలలే మాకు పని ఉంటోంది, ఖాళీగా ఉండే నాలుగునెలలు ప్రభుత్వం మాకు సాయం అందించాలని విన్నవించాడు. పెన్నాడకు చెందిన గీతకార్మికుడు తమ ఆవేదనను చెబుతూ... అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా నరికి చంపేశారు. వైసీపీలోకి వెళ్లలేదని మాపై తప్పుడు కేసు బనాయించి 45 రోజులు జైల్లో పెట్టారు. దీంతో పై చదువులకు కూడా అవకాశం లేకుండా పోయిందని చెప్పాడు. జగన్ రాక్షసపాలనకు కల్లుగీత కార్మికులతోపాటు బిసిలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 51నెలల పాలనలో బిసిలపై 26వేల తప్పుడుకేసులు పెట్టారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం బిసిలకు ప్రత్యేక రక్షణచట్టం తెచ్చి అండగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | శుక్రవారం నడిచిన దూరం: | 202వ రోజు |
|---|---|---|
| 2730.3 కి.మీ. | 20.3 కి.మీ. | శనివారం ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

8.00 - ప్రకాశరావుపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
8.20 - ఆవపాడులో స్థానికులతో మాటామంతీ.
9.50 - సింగరాజుపాలెంలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.
10.30 - పాదయాత్ర ఉంగుటూరు నియోజకవర్గంలోకి ప్రవేశం.
10.50 - నీలాద్రిపురంలో స్థానికులతో మాటామంతీ.
11.05 - నీలాద్రిపురంలో యాదవ సామాజికవర్గీయులతో భేటీ.
12.35 - ఉంగుటూరులో బిసి సామాజికవర్గీయులతో ముఖాముఖి.
1.35 - ఉంగుటూరులో భోజన విరామం.

**సాయంత్రం**

4.00 - ఉంగుటూరు నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.30 - ఉంగుటూరు సెంటర్ లో బిసి సామాజికవర్గీయులతో భేటీ.
5.30 - నారాయణపురం శివాలయం వద్ద స్థానికులతో మాటామంతీ.
5.50 - నారాయణపురం ఐసిఐసిఐ బ్యాంకు వద్ద ఎస్సీలతో సమావేశం.
7.50 - చిననింద్రకొలను శివార్లలో స్థానికులతో మాటామంతీ.
8.20 - చిననింద్రకొలను సెంటర్ లో ఆక్వారైతులతో సమావేశం.
8.30 - చిననింద్రకొలను విడిది కేంద్రంలో బస.

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### దోచుకో......దాచుకో

- పద్దెనిమిదేళ్ల క్రితం
  సైకిల్ ఆస్తి రెండు కోట్ల లోపే
  నేడు రెండు లక్షల కోట్లకు
  నడమంత్రంగా ఎలా పడగలెత్తాడు?
- ఇంత నడమంత్రపు సిరి
  ఏ పార్టీ నేతకు సాధ్యం కాలేదు
  ఏ వ్యాపారికి సాధ్యం కాలేదు
  జలగన్నకు ఎలా సాధ్యమైంది?
- అక్రమంగా కొట్టేస్తేనే కదా?
  రెండు లక్షల కోట్లు దోపిడి వీలైంది
  సక్రమ దారిలో ఎవరికీ సాధ్యం కాదు
- దోచింది దాచోకోవడానికే
  ఊరూర ప్యాలెస్‌లు నిర్మిస్తున్నాడు
  అరవై గదులతో బెంగళూరు ప్యాలెస్
  అదిరిపోయే లోటస్ పాండ్ ప్యాలెస్
  మయసభ లాంటి ఇడుపులపాయ ఎస్టేట్
  పాపాలపుట్ట పులివెందుల ప్యాలెస్
  పేదల ఇళ్లను కూల్చిన తాడేపల్లి ప్యాలెస్
  సూట్ కేస్ కంపెనీల నిలయం చెన్నై ప్యాలెస్
  రుషి కొండను గుండుకొట్టి విశాఖ ప్యాలెస్
- రాజభవనాల్ని తలదన్నే
  ఇంద్రభవనాల్ని చిన్నబుచ్చే
  ఎన్నెన్నో ప్యాలెస్‌లు నీకెందుకు?
  దోచింది దాచుకోవడానికనేది నిజం
- లెక్కల్లో చూపేవి 16 కంపెనీలు
  గుట్టుగా దాచేవి యాభై సూట్ కేసు కంపెనీలు
  బినామీ పేర్లతో వేలాది ఎకరాలు
  తన దోపిడీ నుండి ప్రజా దృష్టి మళ్లించేందుకు
  దొంగే... దొంగ దొంగ అని అరచినట్లు
  తన దోపిడీని ఎదుటివారికి అంటగట్టి
  చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జలగన్న నైజం.



**వసూళ్లలో రికార్డు**
నాడు అన్న ఎన్.టి.ఆర్.
నటించిన అడవిరాముడు
సినిమాకు వసూళ్ళైన 4 కోట్లు
రికార్డు నేటి 800 కోట్లకు
సమానం
- టి.డి.జనార్ధన్

**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



స్టడీ సర్కిల్స్
పోటీ పరీక్షలు రాసే వారికి
ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి
స్టడీ సర్కిల్స్ ఏర్పాటు
చేశారు మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్



## స్వర్ణాంధ్ర దీక్షా ఋషి

పల్లవి: వినీల - ఆకాశంలోన
విహరించె చల్లనైన చందురుడా
ఎండల్లోనా - వానల్లోనా!
మారదులే నీ నైజం చందురుడా ||వినీల||

1. ముంచె మబ్బులు - నిన్ను చుట్టినా
ముదముతో సాగావు - చల్లగా
తొంగి,తొంగి చూశావు
దరహాసం చేసావు
అహర్నిశలు శ్రమించావు
అందరిపై నీ చలువ
నీడనే - పరిచావు ||వినీల||

2. గాలి, దుమారం - నీ పై వీచినా
నీ ఉనికి వీడలేదు - చందురుడా
నిను కమ్మిన మబ్బులన్ని
సిగ్గుపడి-తొలగిపోయె
నీ చల్లని - వెలుగులె చూపావు
లోకానికి - దీపంగ మిగిలావు ||వినీల||

3. మలినం లేని - నీ హృదయంలో
మచ్చలెన్ని ఉన్నాయని అన్నారు
మరు బదులు - నియ్యక
బెదిరి క్రుంగి - పోవక
ధైర్యంతో - ధీర గుణములతో
దయ, శాంతి - కపోతానివై
స్వర్ణాంధ్రకు- చలువ నిలయమైనావు ||వినీల||

గేయ రచయిత్రి
శ్రీమతి పాపగంటి పుష్పలీల
(ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు గ్రహీత మచిలీపట్నం, కృష్ణా జిల్లా)

# గోపాలపురం నియోజకవర్గంలో దద్దరిల్లిన యువగళం

అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టిన జనం | నేడు ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర













రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గంలో దద్దరిల్లింది. యువనేతకు సంఘీభావంగా పెద్దఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చారు. అడుగడుగునా యువనేతను భారీ గజమాలలతో సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. 201వరోజు పాదయాత్ర పొంగుటూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమై పోతవరం వద్ద గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మహిళలు యువనేతకు హారతులతో నీరాజనాలు పట్టారు. దారిపొడవునా భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంపిణీచేసిన లోకేష్.. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే పథకాలను వివరించారు.గత నాలుగేళ్లుగా గ్యాస్, పన్నులు, ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు అవేదన వ్యక్తంచేశారు. మరికొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. నల్లజర్లలో కల్లుగీత కార్మికులతో సమావేశంలో వారి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన రోడ్ల దుస్థితిని నిరసిస్తూ యువనేత నారా లోకేష్ చీపురుగూడెంలో రహదారిలో వరినాట్లువేసి నిరసన తెలిపారు. పొంగుటూరు నుంచి ప్రారంభమైన పాదయాత్ర పోతవరం, కవులూరు, చీపురుగూడెం, నల్లజర్ల మీదుగా ప్రకాశరావుపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 201వరోజు యువనేత లోకేష్ 20.3 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2730.3 కి.మీ.ల మేర పూర్తయింది. శనివారం యువగళం పాదయాత్ర ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

- గోపాలపురం











యువనేత లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

## పంచాయితీల నిధుల దొంగ జగన్‌రెడ్డి!

ఇది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు చెబుతూ 2017లో నల్లజర్ల ప్రజలు ఏర్పాటు చేసిన శిలాఫలకం. గత ప్రభుత్వ హయాంలో నూరుశాతం సిమెంటు రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల, సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, పింఛన్లు, ఆహార భద్రత, ఎల్ఇడి వీధి దీపాలు, గ్యాస్ సిలెండర్లు అందజేసి నల్లజర్లను స్మార్ట్ విలేజ్‌గా తీర్చిదిద్దాం. రాష్ట్రప్రభుత్వం నుంచి మేం అదనపు నిధులిచ్చి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే, పంచాయితీలకు కేంద్రం విడుదల చేసిన 14,15 కమిషన్ ఫైనాన్స్ నిధులు 9వేల కోట్లు దొంగిలించాడు గజదొంగ జగన్ రెడ్డి.



చైతన్యరథం

# అధికారంలోకి వచ్చాక కులవృత్తులను కాపాడతాం!











- అన్ సీజన్‌లో గీత కార్మికులకు సాయంపై చర్చిస్తాం
- చంద్రన్న బీమా పథకాన్ని రూ.10లక్షలకు పెంచుతాం
- బీసీలపై జగన్ పెట్టిన అక్రమ కేసులన్నీ ఎత్తివేస్తాం
- గీత కార్మికులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

గోపాలపురం:టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల వృత్తులను కాపాడతాం, బీసీ కార్పొరేషన్లు బలోపేతం చేస్తాం, దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఆదుకుంటాం, కల్లు గీత కార్మికులకు అన్ సీజన్ 4 నెలల సమయంలో వారిని ఆదుకోవడానికి పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. నల్లజర్లలో కల్లుగీత కార్మికులతో ముఖాముఖి సమావేశమైన లోకేష్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బీసీలకు పుట్టినిల్లు టీడీపీ. బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ. బీసీలకు దివంగత ఎన్టీఆర్ 24శాతం రిజర్వేషన్లు అమలు చేయగా, చంద్రబాబు బీసీల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో దేవేందర్ గౌడ్‌ని హోంమంత్రిని చేసిన ఘనత టీడీపీది. నవ్యాంధ్రలో కేఈ కృష్ణ మూర్తిని ఉప ముఖ్యమంత్రి చేసాం. కల్లు గీత కార్మికుల కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.105 కోట్లు ఖర్చు చేసాం. ఆదరణ పథకంలో భాగంగా పనిముట్లు, టూ వీలర్ లు అందజేసాం.

### నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తాం. కల్లు గీత కార్మికుల ఆదాయం పెంచడానికి కృషి చేస్తాం. స్కూల్ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను జగన్ నాశనం చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ మూడు పథకాలను తిరిగి మరింత పటిష్ఠంగా అమలు చేస్తాం. జగన్ పిల్లలు విదేశాల్లో చదువుకోవచ్చు, పేదల పిల్లలు విదేశాల్లో చదువుకోకూడదు అన్నట్లుగా వ్యవహరించడం దారుణం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 6లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. చంద్రబాబు గారి హయాంలో కియా, ఫాక్స్ కాన్ లాంటి ఎన్నో కంపెనీలు వచ్చాయి. చంద్రబాబు విజనరీ.... జగన్ ఒక ప్రిజనరీ, అందుకే ఏ కంపెనీ రాష్ట్రానికి రావడం లేదు.

### చంద్రన్న బీమా అమలుచేస్తాం

టీడీపీ హయాంలో బీమా పక్కాగా అమలు చేసాం. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే వెంటనే ఆదుకున్నాం. మత్స్యకారులకు ఎలాఅయితే వేట విరామం సమయంలో సహాయం అందించామో అలాగే కల్లు గీత కార్మికులకు పనిలేని సమయంలో సహాయం అందించే ఆలోచన చేస్తున్నాం. పార్టీలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం. చంద్రన్న బీమా పథకాన్ని తిరిగి అమలు చేస్తాం. 10లక్షలు చేస్తామని గతంలోనే చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ దానికి కట్టుబడి ఉంది. చంద్రన్న బీమా పథకం పేరు వైఎస్ఆర్ బీమా అంటూ జగన్ పేరుమార్చాడు కానీ పథకాన్ని నిర్వీర్యం చేసాడు. జగన్ సంపూర్ణ మద్యపాన నిషేధం అని ఇప్పుడు జే బ్రాండ్లు అమ్ముకుంటున్నాడు. జే బ్రాండ్ లిక్కర్ కోసమే కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టాడు జగన్. అనేక అక్రమ కేసులు పెడుతున్నాడు. జగన్ బీసీలపై పెట్టిన అక్రమ కేసులన్నీ టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే కేసులు ఎత్తేస్తాం.

### కల్లుగీత కార్మికులు మాట్లాడుతూ...

ప్రమాదకరమైన వృత్తిచేస్తున్నాం. నిత్యం ప్రమాదాల పాలు అవుతున్నాం. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సాయం, బీమా అందడం లేదు. పని లేని సమయంలో కల్లు గీత కార్మికులకు సహాయం అందించాలి. లిక్కర్ షాపుల్లో మాకు హక్కు కల్పించాలి. కనీసం 20 శాతం షాపులు మాకు కేటాయించాలి. బీసీలపై అనేక కేసులు పెట్టి వేధిస్తుంది వైసీపీ ప్రభుత్వం. అమర్నాథ్ గౌడ్ ని కిరాతకంగా చంపేసారు. బయటకి వెళ్ళాలి అంటేనే ఎవరు దాడి చేస్తారో అని భయం వేస్తుంది. మా ఇంట్లో మహిళల్ని బయటకి పంపాలి అన్నా భయపడుతున్నాం. జగన్ ప్రభుత్వం మమ్మలని వేధిస్తుంది. అక్రమ కేసులు పెట్టి నరకంచూపిస్తున్నారు. జే బ్రాండ్లు అమ్ముకోవడానికి జగన్ మాపొట్ట కొడుతున్నాడు. తాటి, ఈత చెట్లు పెద్ద ఎత్తున పెంచడానికి ప్రభుత్వం సహాయం అందించాలి. విదేశీ విద్య పథకం జగన్ రద్దు చేయడం వలన మా పిల్లలు విదేశాల్లో చదువుకోలేక పోతున్నారు. కల్లు గీత కార్మికులకు నాలుగు నెలల్లో సీజన్ ఉండదు. ఆ సమయంలో ప్రభుత్వమే సహాయం అందించాలి.

## గీతకార్మికులకు పాలసీ తెచ్చాం

గతంలో తాటి చెట్లు పెంచడానికి సహకారం అందించాం. కల్లు గీత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెచ్చి, బీమా అమలు చేసింది టీడీపీ. 50 శాతం సబ్సిడీతో 30 లక్షల రూపాయలు వరకూ రుణాలు అందజేసింది టీడీపీ ప్రభుత్వం. జగన్ అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం అయినా ఇచ్చాడా? ఒక్క టూ వీలర్ ఇచ్చాడా? పనిముట్లు అందజేసారా? 26 వేల మంది బీసీలపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. బీసీ నాయకుల పై కేసులు పెట్టి వేధించారు. అమర్నాథ్ గౌడ్ ని వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అమర్నాథ్ గౌడ్ అక్క ని మా అమ్మ చదివిస్తున్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా టీడీపీ ప్రభుత్వమే భరిస్తుంది.







# జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు: సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు

గోపాలపురం నియోజకవర్గం కవులూరులో సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2006లో మా ప్రాంతంలో భగవాన్ సత్యసాయి బాబా తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ తాగునీటి ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను ఎల్ అండ్ టీ కంపెనీకి అప్పగించారు. సత్యసాయి బాబా శివైక్యం చెందాక ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టులో పనిచేసే కార్మికులకు 2019 వరకు జీతాలు అందాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటినుండి ప్రాజెక్టు నిర్వహణ బిల్లులన్నీ నిలిపేసింది. 2021 జూన్ వరకు నిర్వహించిన తాలూక బిల్లులను వైసీపీ ప్రభుత్వం పెండింగ్ పెట్టింది. ఎల్ అండ్ టీ కంపెనీకి బిల్లులు ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు నిర్వహణ బాధ్యత నుండి వైదొలిగారు. ఈ ప్రాజెక్టు రెండు సంవత్సరాల నుండి మూతబడింది, 25లక్షల మంది తాగునీరు లేక ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ఈ ప్రాజెక్టును తెరిచారు, కానీ 2వేల మంది కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు నిర్వహణ, కార్మికులకు వేతనాలు సక్రమంగా జరిగేలా చూడాలి.

**జీతాలు చెల్లించి, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి చేతగాని, అసమర్థపాలనకు నిదర్శనం నిలచిపోయిన సత్యసాయి తాగునీటి పథకం. పేదవాళ్లకు గుక్కెడు మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది. అనంతపురం, గోదావరి జిల్లాల్లో 1360 గ్రామాల ప్రజల దాహార్తి తీర్చేందుకు భగవాన్ సత్యసాయిబాబా వందలకోట్లరూపాయల సొంతనిధులతో తాగునీటి పథకాన్ని ఏర్పాటుచేశారు. సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులకు జీతాలు, కరెంటు బిల్లులు కట్టలేక మూల నబెట్టిన దివాలాకోరు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. టిడిపి అధికారంలోకి వచ్చాక సత్యసాయి వాటర్ వర్క్స్ ను దత్తత తీసుకొని మరిన్ని గ్రామాలకు విస్తరించి తాగునీరు అందిస్తాం. సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులకు జీతాలు చెల్లించి, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటాం.



# నోటీసులు ఇవ్వకుండా భూములు ఖాళీ చేయాలంటున్నారు: జి.కొత్తపల్లి గ్రామ దళితులు

గోపాలపురం నియోజకవర్గం ప్రకాశరావుపాలెంలో జి.కొత్తపల్లి గ్రామ దళిత మహిళలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొత్తపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 141-6ఎలో 3.70 ఎకరాల కొండ పోరంబోకు భూమి ఉంది. మా పూర్వీకులనుంచి వంశపారంపర్యంగా ఈ భూమిని మేము సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం మా చేతిలో ఉన్న ఈ భూమిని లాక్కోవాలని చూస్తోంది. నోటీసులు ఇవ్వకుండా భూములు ఖాళీ చేయాలని చాటింపువేసి, ఈ భూమిలో పరిశ్రమలు వస్తున్నాయని చెబుతున్నారు. అధికారులకు మా వద్ద ఉన్న హక్కు పత్రాలు చూపించి కోర్టు ద్వారా ప్రస్తుతం స్టే తెచ్చుకున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా భూములను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలి.

**వాస్తవ లబ్ధిదారులను గుర్తించి పట్టాలు అందజేస్తాం**

జగన్ పాలనలో దళితులు, బలహీనవర్గాల భూములను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 12వేల ఎకరాల దళితుల భూమిని లాక్కుంది. ఏపీ చరిత్రలో తొలిసారిగా దళితుల భూమి విస్తీర్ణం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జి.కొత్తపల్లి దళితులు సాగుచేసుకుంటున్న వాస్తవ లబ్ధిదారులను గుర్తించి పట్టాలు అందజేస్తాం.



# ట్యాక్సులు తగ్గించాలి: లారీఓనర్స్ అసోసియేషన్ ప్రతనిధులు

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ద్వారకాతిరుమల శ్రీ విఘ్నేశ్వర లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో గ్రీన్ ట్యాక్స్ రూ.200 ఉండేది, నేడు రూ.16,780 చేశారు. గతంలో క్వార్టర్ ట్యాక్స్ రూ.6,050 ఉంటే నేడు రూ.9,300లకు పెంచారు. గతంలో డీజిల్ లీటర్ ధర రూ.67.50ఉంటే, నేడు రూ.99కు పెంచారు. ఫోర్ వీల్ టాటా మ్యాజిక్ గ్రీన్ ట్యాక్సులు కూడా తగ్గించి ఆదుకోవాలి. ఈ ప్రభుత్వంలో లారీ పరిశ్రమ నష్టాల్లో కూరుకుపోయింది. లారీలపై ఆధారపడిన వారి జీవనోపాధి అగమ్యగోచరమైంది. మీరు అధికారంలోకి వచ్చాక ట్యాక్సులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి.

**పన్నులతోపాటు పెట్రోలు, డీజిల్ ధరలూ తగ్గిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో రవాణా రంగం కుదేలైంది. ఎడాపెడా ట్యాక్సులు విధించి రవాణారంగంపై ఆధారపడిన లక్షలాది కార్మికుల జీవితాలను రోడ్డునపడేశారు. ఈ ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక అడ్డగోలు పన్నులతోపాటు పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తాం. రవాణారంగ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆదుకుంటాం.

# దళారీ వ్యవస్థను రద్దు చేయాలి: విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ కార్మికులు

గోపాలపురం నియోజకవర్గం చీపురుగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ హోదాల్లో 26వేల మంది విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నాం. అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నాం. న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం ఎన్ని సార్లు అందోళన చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులకు విద్యుత్ సంస్థలే నేరుగా జీతాలు చెల్లించవచ్చని మన్మోహన్ సింగ్ కమిటీ చెప్పింది. అయినా నేటి యాజమాన్యం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. విద్యుత్ సంస్థలే నేరుగా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. రెగ్యులర్ ఉద్యోగుల మూల వేతనాన్ని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనంగా నిర్ణయించాలి. ఏపీ ట్రాన్స్ కో, ఏపీ జెన్కో, ఏపీ డిస్కామ్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మాటతప్పడం, మడమతిప్పడం జగన్ కు వెన్నతోపెట్టిన విద్య. వారంలో సీపీఎస్ రద్దుచేస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీని గాలికొదిలేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తాం. విద్యుత్ శాఖలో దళారీ వ్యవస్థను రద్దుచేసి పారదర్శకమైన విధానాన్ని అమలుచేస్తాం.





# వ్యవసాయ భూములకు నీరు రావడం లేదు: పోతవరం గ్రామ రైతులు

గోపాలపురం నియోజకవర్గం పోతవరం గ్రామరైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తాడిపూడి కాలువ నుండి మా వ్యవసాయ భూములకు నీరు రావడం ఆగిపోయింది. ఫలితంగా మా భూముల్లో వరి నారు ఎండిపోయింది. కొన్ని భూముల్లో నీరు లేక వరినాట్లు వేయలేదు. తాడిపూడి కాలువ నుండి నీరు ఇవ్వాలని ఎన్నిసార్లు అధికారులను అడిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. సీతామావు డ్యామ్ ఆరు సంవత్సరాల క్రితం వరదల్లో కొట్టుకుపోయింది. ఈ డ్యామ్ ఆయకట్టు మొత్తం 1,500 ఎకరాలు ఉంది. పోతవరం నుండి యర్నగూడెం రోడ్డు అధ్వానంగా ఉంది. పోతవరం నుండి రాజమండ్రి వరకు అనారోగ్య సమస్యలతో వెళ్లడానికి కూడా సరైన రోడ్డు సదుపాయం బాగోలేదు. పోతవరం నుండి నల్లజర్ల వెళ్లే రహదారి వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోయింది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**రైతుల కష్టాలు తొలగిస్తాం**

జగన్మోహన్ రెడ్డికి అడ్డగోలు దోపిడీపై ఉన్న రైతులకు సాగునీరు అందించడంపై లేదు. టీడీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294కోట్లు ఖర్చు చేశాం. జగన్ అధికారంలోకి వచ్చాక నాలుగోవంతు కూడా ఖర్చుచేయలేదు. గత ప్రాజెక్టులకు కనీసం సక్రమంగా నిర్వహించలేని పరిస్థితిలో దివాలాకోరు ప్రభుత్వం ఉంది. అధికారంలోకి వచ్చాక తాడిపూడి కాల్వ నుంచి పోతవరం పొలాలకు నీరందించే అవకాశాన్ని పరిశీలించి రైతుల కష్టాలు తొలగిస్తాం. సీతామావు డ్యామ్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రవ్యాప్తంగా పాడైన రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

# ఒకే దేశం-ఒకే ఎన్నికలుపై రామ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ

## కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికల కోసం గత కొంతకాలంగా కసరత్తులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే దేశం-ఒకే ఎన్నికలు అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. సెప్టెంబరులో ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటన వెలువడిన మరుసటి రోజే జమిలి ఎన్నికల కోసం కమిటీ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో దేశ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలన్న ఆలోచనను మోదీ సర్కారు గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తోంది. ఇప్పుడు దీన్ని అమల్లోకి తెచ్చేలా కార్యాచరణ చేపట్టింది. ఈ బాధ్యతను మాజీ రాష్ట్రపతి కోవింద్‌కు అప్పగించింది. ఈ కమిటీకి కోవింద్ నేతృత్వం వహించనున్నారు. కమిటీ సభ్యులపై త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించనుంది. నిపుణులు, పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశాలు జరపనుంది. ఈ కమిటీలో రాజ్యాంగ నిపుణులు సభ్యులుగా ఉంటారని తెలుస్తోంది. కేబినెట్ కార్యదర్శి, మాజీ సీజేఐ, మాజీ ఈసీఐ, విశ్రాంత న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారని తెలుస్తోంది. రాజ్యాంగ సవరణలు అవసరం కాబట్టి ఈ కమిటీలో ఇద్దరు విశ్రాంత న్యాయమూర్తులను నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. చట్టపరమైన, రాజకీయపరమైన అభిప్రాయాలను ఈ కమిటీ సేకరిస్తుంది.

### ఏమిటీ జమిలీ ఎన్నికలు..?

దేశ వ్యాప్తంగా ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలన్నది దీని లక్ష్యం. అంటే లోక్‌సభ, శాసనసభ ఎన్నికల ఓటింగ్ ఒకేసారి నిర్వహించడం. ప్రస్తుతం శాసనసభలకు, పార్లమెంట్కు వేర్వేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సారి సెప్టెంబర్ 18-22 మధ్య జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి ప్రధానిగా మోదీ తొలిసారి అధికారం చేపట్టిన నాటి నుంచే దీనిపై మాట్లాడుతున్నారు.

### తేలిక కాదు..

ఈ బిల్లు పాస్ కావాలంటే రాజ్యాంగ సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ సవరణలకు లోక్‌సభలోని 543 సభ్యుల్లో కనీసం 67శాతం (మూడింట రెండు వంతులు) అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సభ్యుల్లో 67 శాతం మంది దీనిని సమర్థించాలి. దీనికి తోడు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనికి ఆమోద ముద్రవేయాలి. అంటే 14 రాష్ట్రాలు ఈ బిల్లు పక్షాన నిలవాల్సి ఉంటుంది. ప్రస్తుతం భాజపా 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా.. దానికి మద్దతు ఇచ్చే పక్షాలు మరో 6 రాష్ట్రాల్లో పాలిస్తున్నాయి. ఎన్డీఏకు లోకసభలో దాదాపు 333 ఓట్ల బలం ఉంది. ఇది 61శాతానికి సమానం. మరో 5శాతం ఓటింగ్‌ను సంపాదించడం దానికి కష్టమే. రాజ్యసభలో కేవలం 38శాతం మాత్రమే సీట్లు ఉన్నాయి.

### కలిపి ఎన్నికలు ఎందుకు..?

2019లో లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం రూ. 10,000 కోట్లు వెచ్చించినట్లు అంచనాలున్నాయి. అదే సమయంలో ఒక్కో రాష్ట్ర ఎన్నికలకు ప్రభుత్వం రూ.250 కోట్ల నుంచి రూ.500 కోట్లు వెచ్చిస్తోంది. ఈ ఖర్చుకు రాజకీయ పార్టీల వ్యయం చేర్చితే కళ్లు తిరిగిపోతాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయా పార్టీల ఖర్చు రూ.60 వేల కోట్ల వరకు ఉందని అప్పట్లో సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అనే సంస్థ వెల్లడించింది. భారత చరిత్రలోనే అవి అత్యంత ఖరీదైన ఎన్నికలుగా నిలిచాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు ఈ ఖర్చు మొత్తం కలిసొస్తుందన్న వాదన ఉంది. దీంతోపాటు ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా సమర్థంగా వినియోగించుకొనే అవకాశం లభిస్తుంది. సాధారణ అధికారులు ఎన్నికల విధుల్లో ఉంటే పాలన మందగిస్తుంది. అందుకే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే.. సమయం ఆదా అయి వారు పాలనపై దృష్టి సారించడానికి అవకాశం లభిస్తుంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పాలసీలు, పథకాలను అమలు చేయడంలో తరచూ ఎన్నికల కోడ్ రూపంలో అడ్డంకులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. దీంతోపాటు ఎన్నికల కోడ్ కారణంగా కొత్త ప్రాజెక్టుల ప్రారంభం వంటివి వాయిదా పడే అవకాశాలుండవు.

జమిలి ఎన్నికల కారణంగా ఒకేసారి అన్ని రకాల ఓటింగ్ జరగడం ఓటర్లకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఫలితంగా పోలింగ్ శాతం పెరుగుతుందని లా కమిషన్ పేర్కొంది. ఇబ్బందులూ ఉన్నాయి. శాసనసభ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతో పాటు జరపడానికి వీలుగా రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం సహా ఇతర పార్లమెంటరీ ప్రొసీజర్లను సవరించాల్సి ఉంటుంది. ఇందుకు రాష్ట్రాల అంగీకారం కూడా చాలా అవసరం. జమిలి ఎన్నికల కారణంగా జాతీయ అంశాలు ప్రచారంలో అధిక భాగాన్ని ఆక్రమిస్తే.. స్థానిక అంశాల పాత్ర తగ్గిపోతుందని పార్టీలు భయపడుతున్నాయి. ముఖ్యంగా స్థానిక పార్టీల్లో ఈ



భయం ఎక్కువగా ఉంది. ఇక ఎన్నికల ఖర్చులో కూడా స్థానిక పార్టీలు జాతీయ పార్టీలతో పోటీపడాల్సి రావడం ఇబ్బందికరంగా మారుతుందనే అనుమానాలున్నాయి. 2015లో జరిగిన ఓ సర్వే ప్రకారం, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే.. 77 శాతం మంది ప్రజలు ఒకే పార్టీ లేదా కూటమిని ఎన్నుకునే అవకాశాలున్నాయి. అదే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఆరు నెలలు తేడాతో నిర్వహిస్తే ఒకే పార్టీని ఎన్నుకొనే అవకాశాలు 61శాతానికి తగ్గిపోతాయని తేలింది. 1967 వరకు ఈ విధంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోసం ఒకేసారి ఎన్నికలు నిర్వహించారు. కానీ, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దుకావడం, 1970లో ఏడాది ముందే లోక్సభ రద్దు వంటి పరిణామాలతో ఈ విధానం కొనసాగించడం సాధ్యం కాలేదు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలీ ఎన్నికల ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. కానీ, అప్పట్లో ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. 1999లో లా కమిషన్ నివేదిక దీనిని మరోసారి లేవనెత్తింది. 2016లో ప్రధాని మోదీ ఈ ఆలోచనను మరోసారి ప్రతిపాదించారు. ఆ మరుసటి ఏడాదే దీనిపై నీతి అయోగ్ కసరత్తు చేసింది. 2019లో ఈ అంశంపై ప్రధాని వివిధ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేయగా.. కాంగ్రెస్ సహా చాలా పక్షాలు దీనికి దూరంగా ఉన్నాయి. అతికొద్ది పార్టీలు మాత్రమే ప్రతినిధులను పంపాయి. 2022లో తాము జమిలి ఎన్నికల నిర్వహణకు సిద్ధమని సీఈసీ సుశీల్ చంద్ర ప్రకటించారు. 2022 డిసెంబర్ ఈ రకం ఎన్నికలపై లాకమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయాలను ఆహ్వానించింది.



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మొదటి సారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి శుక్రవారానికి 28 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో చంద్రబాబుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేత గోనుగుంట్ల కోటేశ్వరరావు

# ప్రత్యేక హెూదాపై ప్రజలకు జగన్ నమ్మకద్రోహం: యనమల

## చంద్రబాబుపై నెపం వేసి తప్పించుకోవాలని చూస్తున్నారు - హెూదాపై పోరాడింది టీడీపీనే

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకువస్తామని నాడు నమ్మబలికిన జగన్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దారుణంగా వంచించారని టీడీపీ సీనియర్ నేత, శాసనమండలి పక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. హెూదా విషయంలో గత ప్రభుత్వంపై నెపం వేస్తూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో యనమల తప్పుబట్టారు. ప్రత్యేకహెూదాపై రాజీపడేది లేదని ఆనాడే చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని పలుమార్లు డిమాండ్ చేశారు. అయితే అనాటి కేంద్ర ప్రభుత్వం హెూదా ముగిసిన అధ్యాయమని, 14వ ఆర్థికసంఘం ఇకపై ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హెూదా వద్దని చెప్పిందన్నారు. దీంతో ఏపీకి హెూదాతో సమానమైనవన్నీ ఇస్తామంటూ ఆనాటి కేంద్ర పెద్దలు ప్రత్యేక ఆర్థికసాయం ప్రకటించారు. అయితే ప్రత్యేకహెూదా ఇస్తేనే మాకు సంతోషమంటూ.. కేంద్రం ఇచ్చింది తీసుకుంటూనే రాష్ట్రానికి రావాల్సింది అడుగుతామంటూ



చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. అనంతరం ప్రత్యేక హెూదా ఏ రాష్ట్రానికీ ఉండదని చెప్పి 11 రాష్ట్రాలకు హెూదా పొడిగించడంతో రాష్ట్రానికి కూడా హెూదా ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

అయితే ఎన్నికల ముందు ప్రత్యేక హెూదాపై ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి.. ఆ తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రత్యేక హెూదా వస్తే ప్రతి జిల్లా హైదరాబాద్ లా మారిపోతుందని ప్రచారం చేశారు. నేడు కేసుల మాఫీ కోసం ప్రత్యేక హెూదాతో పాటు విభజన హామీలు, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారు. హెూదా కోసం ఏనాడు కేంద్రాన్ని నిలదీయలేదు. కేంద్రంలో బీజేపీకి మెజార్టీ ఉన్నందున ఏమీ చేయలేమని జగన్ రెడ్డి చెప్పడం ప్రజలను మోసం చేయడం కాదా? ప్రత్యేక హెూదాపై సార్ ప్లీజ్.. సార్ ప్లీజ్ అని అభ్యర్థించాల్సిందేనంటూ జగన్ రెడ్డి మాట్లాడటం అసమర్థత కాదా? ఇప్పటికైనా ప్రజలను పక్కదారి పట్టించడం మాని ప్రత్యేక హెూదా, రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి కృషిచేయాలని యనమల హితవు పలికారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్‌కు అదనపు కేటాయింపులు చేశామని మంత్రి నాగార్జున డప్పాలు

## దారిమళ్లించిన నిధుల గురించి ఎందుకు మాట్లాడటం లేదు: ఎంఎస్ రాజు

అమరావతి (చైతన్యరథం): ఎస్సీ సబ్‌ప్లాన్‌కు గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం రూ.1486 కోట్లు అదనపు కేటాయింపులు చేశామంటూ వెలగపూడిలో నిర్వహించిన ఎస్సీ సబ్‌ప్లాన్ నోడల్ ఏజెన్సీ సమావేశంలో మంత్రి మేరుగ నాగార్జున డప్పాలు కొట్టుకున్నారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు విమర్శించారు. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో దాదాపు రూ.40 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి మంత్రి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో రాజు మండిపడ్డారు. తెదేపా ప్రభుత్వం ఐదేళ్లలో సబ్‌ప్లాన్‌కు కేటాయించిన నిధులలో వరుసగా 2014-15లో 60.81 శాతం, 2015-16లో 94.73 శాతం, 2016-17 లో 83.79 శాతం, 2017-18 లో 97.77 శాతం, 2018-19లో 79.30 శాతం ఖర్చు చేసింది. ఐదేళ్లలో సరాసరిన 85 శాతం ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేయడం అటుంచితే దాదాపు రూ.45 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను నవరత్నాల పేరుతో జనరల్ పథకాలకు దారిమళ్లించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం నికరంగా సబ్‌ప్లాన్‌కు ఖర్చు చేసింది 10 శాతం కూడా ఉండదు. వైకాపా ప్రభుత్వానికి దమ్ము, దైర్యం ఉంటే సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి నోడల్ ఏజెన్సీని నిర్వీర్యం చేసి వివిధ శాఖలు చేసిన ఖర్చులు వివరాలు తెలియజేయాలని నాగార్జున నీతులు పలుకుతున్నారు. దళితుల నిధులకు సంబంధించి మేరుగ నాగార్జునకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు దారి మళ్లించకుండా జగన్‌రెడ్డిని నిలదీయాలి. నాలుగేళ్లలో నలుగురికైనా ఎస్సీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ లోన్లు ఇచ్చారా? ఒక్క దళిత కాలనీలోనైనా కిలో మీటర్ రోడ్డు వేశారా? సబ్‌ప్లాన్ నిధులు జనరల్ పథకాలలో కాకుండా దళితులకు చెందిన ప్రత్యేకమైన పథకాలకు



ఖర్చు చేశారమనే విశ్వాసం వైకాపా ప్రభుత్వానికి, మేరుగ నాగార్జునకు ఉంటే బహిరంగ చర్చకు రావాలని రాజు సవాల్ విసిరారు.

## సూర్యుడిపై పరిశోధనలకు

# నేడు ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం

- 15 లక్షల కిలోమీటర్లు
- 125 రోజుల ప్రయాణం
- రోజుకు 1440 ఫోటోలు

బెంగళూరు: చంద్రయాన్-3 విజయోత్సాహంలో ఉన్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో) మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సిద్ధమైంది. సూర్యుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన 'ఆదిత్య-ఎల్ 1 ప్రయోగానికి శుక్రవారం కౌంట్ డౌన్ మొదలుపెట్టింది. శనివారం (సెప్టెంబరు 2) ఉదయం 11.50 గంటలకు ఆదిత్య-ఎల్ 1 ఉపగ్రహాన్ని మోసుకుని 'పీఎస్ఎల్వీ సీ-57 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. భూమి నుంచి సూర్యుడి దిశగా దాదాపు 15 లక్షల కి.మీల దూరంలో ఉన్న 'లాగ్ రేంజ్ 1 ప్రాంతానికి చేరుకునేందుకు ఈ మిషన్‌కు 125 రోజుల సమయం పడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు. భూమికి, సూర్యుడికి మధ్య దూరంలో



ఇది కేవలం ఒక శాతం మాత్రమే.

**ముప్పును ముందుగానే గుర్తించేందుకు..!**

సూర్యుడు మనకు సమీప నక్షత్రం. అందువల్ల మిగతా నక్షత్రాలతో పోలిస్తే సూర్యుడిని సవివరంగా అధ్యయనం చేయొచ్చు. దీనిద్వారా 'పాలపుంతతో పాటు ఇతర గెలాక్సీల్లోని తారల గురించి మరింత సమాచారం తెలుసుకోవచ్చు. మరోవైపు.. సూర్యుడిపై విస్ఫోటాల ద్వారా సౌర వ్యవస్థలోకి అపారమైన శక్తి విడుదలవుతుంటుంది. ఇది భూమి వైపు మళ్లినట్లయితే.. మన సమీప అంతరిక్ష వాతావరణంలో అవాంతరాలు ఏర్పడతాయి. ఉపగ్రహాలు, వ్యోమనౌకలు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రభావం పడుతుంది. కాబట్టి.. ఇటువంటి ఘటనలను ముందుగానే గుర్తించడం ముఖ్యం. తద్వారా దిద్దుబాటు చర్యలకు అవకాశం లభిస్తుంది' అని ప్రయోగం సందర్భంగా ఇస్రో పేర్కొంది.

**'చంద్రయాన్-1 మాదిరి రాకెట్టే..**

'ఆదిత్య-ఎల్ 1' ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వీ (ఎక్సెల్) రకం రాకెట్‌ను వినియోగిస్తున్నారు. పీఎస్ఎల్వీలో ఇది అత్యంత శక్తిమంతమైనది. 2008లో చంద్రయాన్-1 మిషన్లో, 2013లో మార్స్ ఆర్బిటర్ మిషన్‌లో ఈ రకం రాకెట్లనే వినియోగించారు. 'ఆదిత్య-ఎల్ 1' వ్యోమనౌకను తొలుత దిగువ భూకక్ష్యలో ప్రవేశపెడతారు. భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యల్లో తిరుగుతూ పయనించిన అనంతరం ప్రొపల్షన్ వ్యవస్థలను ఉపయోగించి ఎల్1 పాయింట్ వైపు మళ్లించనున్నారు. ఈ క్రమంలో భూమి గురుత్వాకర్షణ ప్రాంతం ప్రభావం (ఎస్ఓఐ) నుంచి బయటపడి, చివరికి ఎల్1 చుట్టూ కక్ష్యలోకి చేరుకుంటుంది. ఇక్కడి నుంచి నిరంతరం సూర్యుడిని కనిపెట్టుకోవటానికి వీలుంటుంది.

అదిత్య-ఎల్ 1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లనుంది. 'విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ (వీఈఎల్సీ) ఇందులో కీలకం. సూర్యుడికి సంబంధించి ఇది ఒక్కో నిమిషానికి ఒక్కో ఫొటో చొప్పున రోజుకు 1440 ఫొటోలు ఇస్రోకు పంపుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో పాటు సోలార్ అల్ట్రావయోలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్పరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్ ఎనర్జీ ఎక్స్ స్పెక్ట్రోమీటర్, హై ఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్ స్పెక్ట్రోమీటర్, మాగ్నెటో మీటర్ పేలోడ్లను అమర్చారు. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ హీటింగ్, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందుకు ఇవి అత్యంత కీలకమైన సమాచారాన్ని అందించనున్నాయి.

# గెలుపు కోసం దొంగఓట్లనే నమ్ముకున్న జగన్ రెడ్డి: శ్రావణ్‌కుమార్

- ప్రజాబలం లేదని తెలిసే దొంగఓట్లు, టీడీపీ ఓట్ల తొలగింపుపై దృష్టిపెట్టారు
- ఓటర్ల జాబితా అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదు చేస్తే వైసీపీనేతలు ఎందుకు ఉలికిపడుతున్నారు?
- 2015లో జరిగిన ఓట్ల తొలగింపుతో టీడీపీ ప్రభుత్వానికి ఏం సంబంధం?
- 2019 జనవరి నుంచి మార్చి నాటికి 25లక్షల ఓట్లు ఎలా నమోదయ్యాయో గోపాలకృష్ణ ద్వివేదీ, జగన్ రెడ్డికే తెలుసు.

అమరావతి: ఓటర్ల జాబితా సవరణ పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను టీడీపీ అధినేత చంద్రబాబు.. కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లడంతో వైసీపీ ప్రధాన నేతలు, జగన్ రెడ్డి అనుంగు అనుచరులు గంగవెర్రులెత్తి పోతున్నారని టీడీపీ నేత, మాజీ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి జగన్ పాలెగాళ్లందరూ దొంగఓట్ల వ్యవహారంపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దౌర్జన్యం, దోపిడీ, విధ్వంసాలతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న జగన్ రెడ్డి, తన పరిపాలనపై నమ్మకం లేక వచ్చే ఎన్నికల్లో తన పార్టీకి ఓటమి తప్పదన్న భయంతో దొంగఓట్లు నమోదు చేయించడం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్రలకు తెరలేపారన్నారు. దానిలో భాగంగా ఇష్టానుసారం ఫామ్-7 దరఖాస్తులు పంపే పనిని తనపార్టీ వారికి అప్పగించారు.

ఓటరు జాబితాలో మార్పులు చేయడం, టీడీపీకి పడతాయి అనుకున్న ఓట్లను పోలింగ్ బూత్‌లవారీగా విడగొట్టడం వంటి పనులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా ఓట్లు తొలగించడంపై టీడీపీ అధినేత చంద్ర బాబు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే వైసీపీకి వచ్చిన ఇబ్బందేమిటి? ఆ పార్టీ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారని శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు.

**2015లో జరిగిన ఓట్ల తొలగింపుతో టీడీపీ ప్రభుత్వానికి ఏం సంబంధం?**

తెలుగుదేశం పార్టీ 2015-16లో రాష్ట్రంలో 50లక్షల ఓట్లు తొలగించింది అని విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి సజ్జల, తదితరులు దుష్ప్రచారం చేస్తున్నారు. కేవలం ప్రజల్ని తప్పుదోవపట్టించడానికే వారు నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. 2014లో ఎన్నికలు పూర్తయి, చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తుంటే, ఎన్నికలు పూర్తైన 6, 7 నెలలకు 50 లక్షల ఓట్లు తొలగించాల్సిన అవసరం ఎవరికి ఉంటుంది? నాటి ప్రభుత్వానికి ఆ పని చేయాల్సిన అవసరం ఏమిటి? ఆ రోజున ఐఏఎస్ అధికారి భన్వర్ లాల్ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి విధులు నిర్వహించారు. ఆ సమయంలో కేంద్రప్రభుత్వం ఓటరు గుర్తింపుకార్డుకి ఆధార్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ చేపట్టింది. దానిలో భాగంగా తెలంగాణలో ఉంటున్న ఏపీ ఓటర్ల ఓట్లకు, ఏపీలోని తెలంగాణ ఓటర్ల ఓట్లకు ఆధార్‌ను అనుసంధానించారు. కేంద్ర ఎన్నికల సంఘంతో సంబంధం లేకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఓట్లను ఆధార్‌తో అనుసంధానం చేయడం తప్పని నాటి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒప్పుకున్నారు కూడా. ఈ వ్యవహారంపై స్వేచ్ఛా అనే స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో పిటిషన్ వేసింది. తరువాత సుప్రీంకోర్టుకు వెళ్లడంతో నేటికీ ఆ కేసు విచారణ పెండింగ్‌లోనే ఉంది. ఇదంతా తెలిసి కూడా వైసీపీ నేతలు ప్రజల్ని నమ్మించడానికి అబద్ధాలు చెబుతున్నారు. తెలంగాణ, ఏపీలో సరైన విచారణ జరపకుండా, ఆధార్ అనుసంధానం పేరుతో 2015లో ఇష్టానుసారం గంపగుత్తగా ఓట్లు తొలగించారని నాడు అభ్యంతరాలు వచ్చాయి. ఇంటింటికీ తిరిగి ఓటర్ వెరిఫికేషన్ చేయకుండానే ఓట్లు తొలగించారని కేంద్ర ఎన్నికల సంఘం కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణలో 30 లక్షలు, ఏపీలో 20 లక్షల ఓట్లు తొలగించారని చెప్పింది. ఈ వ్యవహారంలో నాటి టీడీపీ ప్రభుత్వానికి, చంద్రబాబుకి ఎలాంటి సంబంధం లేదనేది వాస్తవమని శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు.

**ఫామ్ - 7 దరఖాస్తులు తమ పార్టీయే నమోదు చేయిస్తున్నదని జగన్ రెడ్డే స్వయంగా చెప్పలేదా?**

ఓట్ల తొలగించడం వైసీపీకి అవసరం లేదని, అలాంటి అక్రమాలు తాము, తమ



ప్రభుత్వం చేయదని వైసీపీనేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఫామ్-7 దరఖాస్తుల్ని ఇష్టానుసారం హైదరాబాద్, బెంగళూరు ఐపీ అడ్రస్‌లతో నమోదుచేసింది వైసీపీ నేతలు కాదని విజయసాయి, సజ్జల, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి చెప్పగలరా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసిన సందర్భంలో ఫామ్-7 దరఖాస్తులు తమ పార్టీవారే అందిస్తున్నట్టు చెప్పింది నిజంకాదా? విచ్చలవిడిగా ఫామ్-7 దరఖాస్తులు నమోదు కావడంపై కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక బృందంతో దర్యాప్తు జరిపిస్తే, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ప్రాంతాల నుంచి కాంట్రాక్ట్ ఏజెన్సీల సాయంతో జగన్‌రెడ్డి అండతో వైసీపీవారే ఫామ్-7 దరఖాస్తులు నమోదు చేయించినట్టు రుజువైంది నిజంకాదా? ఫామ్-7 దరఖాస్తుల నమోదుకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరప కుండా నాడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారిగా ఉన్న గోపాలకృష్ణ ద్వివేదీ వదిలేసింది నిజం కాదా? రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వివేదీ ఎలా పనిచేశారో, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్‌గా ఆయన ఎలా విధులు నిర్వర్తించారో కూడా ప్రజలకు బాగా తెలుసు. పంచాయతీ, ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులేయాలని ఆదేశించినప్పుడే ద్వివేది ఎలాంటి అధికారో అర్థమైంది. ద్వివేది తప్పులను దాచి, ఆయన్ని వైసీపీ ప్రభుత్వమే రక్షిస్తోందని కూడా ప్రజలకు బాగా తెలుసు. వైసీపీ ఐటీ విభాగం నేతృత్వంలోనే రాష్ట్రంలో లక్షలాదిగా ఫామ్ -7 దరఖాస్తులు నమోదైంది వాస్తవం. విశాఖ, విజయవాడ, ఉరవకొండ, పర్చూరు, కొండెపి నియోజకవర్గాల్లో ఇష్టానుసారం ఫామ్-7 దరఖాస్తులు నమోదుచేసి, బీఎల్వోలను బెదిరిస్తూ, ప్రతి నియోజక వర్గంలో 7 నుంచి 10వేల ఓట్లు తొలగించే కుట్రకు వైసీపీ ప్రభుత్వం పథకరచన చేసిందనేది వాస్తవం. మొత్తంగా రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఫామ్-7 దరఖాస్తులు వైసీపీ ప్రభుత్వమే నమోదు చేయించడాన్ని గుర్తించే టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్రఎన్నికల సంఘానికి ఆధారాలతో సహాఫిర్యాదు చేశారని శ్రావణ్‌కుమార్ వివరించారు.

**అధికారులపై మంత్రులు ఒత్తిడి తెస్తున్నది నిజంకాదా?**

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఒక కుటుంబంలోని ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా ఎందుకు విడగొడుతున్నారో వైసీపీ ప్రభుత్వం చెప్పాలి. ఒక ఇంట్లో ఉండే 4, 5 ఓట్లను వివిధ పోలింగ్ బూత్‌లకు,ఒక వీధిలోని ఓట్లను పలురకాల పోలింగ్ స్టేషన్లకు మార్చింది నిజం కాదా? పోలింగ్ స్టేషన్‌కు ఇన్నిఓట్లు చొప్పున తొలగించాల్సిందేనని మంత్రులు సీదిరి అప్పలరాజు,మేరుగ నాగార్జున,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బహిరంగంగానే ఆదేశాలు ఇచ్చింది నిజంకాదా?ఈవిధంగా బరితెగించి రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై టీడీపీ ఫిర్యాదు చేస్తే వైసీపీనేతలు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు? ఇంటింటికీ తిరిగి ఫామ్-7 దరఖాస్తుల్ని విచారించాలని,అర్హులైన ఓటర్లకు తెలియకుండా, వారి ఓట్లు తొలగించడానికి వీల్లేదని టీడీపీ చెబితే, దానికి వైసీపీ నేతలు ఎందుకు కలవరపడుతున్నారని శ్రావణ్‌కుమార్ ప్రశ్నించారు.

**ఓటమి తప్పదని తెలిసే జగన్ రెడ్డి ప్రభుత్వం దొంగఓట్లను నమ్ముకొంది**

రాష్ట్రప్రజలకు మేలుచేయడంలో వెనుకబడిన వైసీపీ నేతలు, దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంపై విసుగుచెంది,ప్రతిపక్షాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు. చంద్రబాబు సభలకు, లోకేష్ యువగళం యాత్రకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు.దాంతో ఏంచేయాలో తెలియక వైసీపీ ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి, దొంగఓట్ల నమోదు, టీడీపీ ఓట్ల తొలగింపునకు కుట్రలు చేస్తోంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే కచ్చితంగా వైసీపీకి ఓటమి తప్పదని అనేక సర్వేలు చెబుతున్న నేపథ్యంలో జగన్‌రెడ్డి, ఆయన బృందం టీడీపీ ఓట్లు తొలగించి, దొంగఓట్ల సాయంతో వచ్చేఎన్నికల్లో గెలవడానికి సిద్ధమైందని శ్రావణ్‌కుమార్ విమర్శించారు.

**కేవలం రెండున్నర నెలల్లో 25 లక్షల ఓట్లు ఎలా పెరిగాయి?**

2019 జనవరి 11 నాటికి రాష్ట్రంలో మొత్తం 3,69,33,091 ఓట్లుంటే, 2019 మార్చి 25 నాటికి ఓట్లు 3,93,51,040కు పెరిగాయి. కేవలం రెండున్నర నెలల్లో 24,12,620కి పైగా ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయి..ఎలా వచ్చాయోవైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పగలదా? అప్పటి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది చలవవల్లే ఇదంతా సాధ్యమైంది నిజంకాదా? కేవలం రెండున్నర నెలల్లో 25లక్షల ఓట్లు చేర్చడంలోని మతలబు గోపాలకృష్ణ ద్వివేది, జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డికే తెలుసు. ప్రజామోదంతో, ప్రజాబలంతో గెలవలేకే వైసీపీ, ఆపార్టీ నేతలు దొంగఓట్లను నమ్ముకుంటున్నారు అనేది గతఎన్నికల సమయంలోనే స్పష్టమైంది.

2024 ఎన్నికలు చట్టబద్ధంగా జరగాలని, అర్హుడైన ప్రతి పౌరుడికి ఓటు ఉండాలని, ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలని చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరితే, వైసీపీ ప్రధాన నేతలు, మంత్రులు ఎందుకు వెర్రెత్తిపోయి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు? వైసీపీ ప్రభుత్వ దొంగఓట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాం. రాష్ట్రంలో గంపగుత్తగా వస్తున్న ఫామ్-7 దరఖాస్తులపై కేంద్ర ఎన్నికల సంఘంలోతైన విచారణ జరిపి,అనర్హులు ఓట్లు తొలగించి, అర్హులైన వారు ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని,ఓటర్ల జాబితా సవరణ పేరుతో వైసీపీ పాల్పడిన అక్రమాలు నిగ్గు తేల్చి, తప్పుచేసిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# ఆ 8 నెలల్లో రాష్ట్రంలో అసలు ఇసుకే అమ్మలేదా

## జేపీ వెంచర్స్ చూపించిన తప్పుడు లెక్కలపై పెద్దిరెడ్డి ఏం చెబుతారు: పట్టాభి

- 2021-22లో 6 నెలలకు, 2022-23లో రెండు నెలలకు జీఎస్టీ రిటర్నులు ఫైల్ చేయలేదు
- ఆ సంస్థ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్టులపై నోరెత్తని మంత్రి పెద్దిరెడ్డి... జీఎస్టీ రిటర్నులపై స్పందిస్తారా?
- సీబీఐ విచారణతోనే వాస్తవాలు నిగ్గు తేలతాయి
- ప్రభుత్వానికి రెండేళ్లకు రూ.1528 కోట్లు కట్టాల్సిన జేపీ సంస్థ జీఎస్టీ రిటర్న్స్‌లో రూ.1421 కోట్ల టర్నోవర్ చూపించడం ఏమిటి?
- ఇసుక తవ్వకాలతో రెండేళ్లలో రూ.107 కోట్ల నష్టం వచ్చిందా
- నష్టపోయిన సొమ్మును జేపీ సంస్థ జేబులో నుంచి తీసి కడుతుందా?
- ఈ జనవరిలో కేవలం 43 వేల టన్నుల ఇసుక మాత్రమే అమ్మితే, రూ.2కోట్ల ఆదాయమే వచ్చిందట



అమరావతి (చైతన్యరథం): గత నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఇసుకమాఫియా సాగించిన రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడిగితే ప్రభుత్వపెద్దలు మౌనం వహించారని, కొద్దిరోజుల క్రితం జేపీ పవర్ వెంచర్స్ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్టుల్లోని అంశాల అధారంగా తాను లేవనెత్తిన ప్రశ్నలపై కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీఎస్టీ రిటర్నులు, ఇసుక అమ్మకాలపై జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ చూపించిన లెక్కలపై మంత్రి పెద్దిరెడ్డి ఏం చెబుతారని ప్రశ్నించారు. ఇసుక తవ్వకాలు.. ఆదాయం.. జేపీ సంస్థ జీఎస్టీ రిటర్నులు సహా మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణతోనే జగన్ రెడ్డి, పెద్దిరెడ్డిల ఇసుక మాఫియా అవినీతి బయటపడుతుం దన్నారు. రెండేళ్లకు సంబంధించి మొత్తం ఎనిమిది నెలలకు జేపీ వెంచర్స్ సంస్థ జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయలేదన్నారు. అంటే ఆ 8 నెలల్లో రాష్ట్రంలో అసలు ఇసుక అమ్మకాలే జరగలేదా అని పట్టాభి ప్రశ్నించారు. ఇసుక రీచ్‌లను జిల్లాలవారీగా తనపార్టీ నేతలకు పంచి పెట్టిన జగన్ రెడ్డి, సామంతరాజుల ద్వారా నెలనెలా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం వచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారనేది రాష్ట్రమంతా తెలిసిన విషయమేన న్నారు. మొన్న మీడియా ముందుకొచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జేపీ పవర్ వెంచర్స్ సంస్థ క్వార్టర్లీ అడిట్ రిపోర్టుల్లోని అంశాలపై మాట్లాడతారని అనుకుంటే, ఉత్తుత్తి ప్రజెంటేషన్‌తో తన ప్రెస్ మీట్ మొత్తాన్ని కామెడీ షోగా మార్చారు. తనకు అలవాటు లేని పనులు చేస్తే ఇలానే అభాసుపాలు అవాల్సి వస్తుందని పెద్దిరెడ్డికి మొన్నటి ప్రెస్ మీట్‌తో బాగా అర్థమై ఉంటుంది. చంద్రబాబుని చూసి, ఆయనకంటే మిన్నగా ఏదో చేయాలనుకొని చివరకు సర్కస్ ఫీట్లతో పెద్దిరెడ్డి మీడియా ముందు భంగపడ్డారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ సబ్ కాంట్రాక్ట్ ఇవ్వడంపై విలేకరుల ప్రశ్నలకు కూడా పెద్దిరెడ్డి ఎవరో ఎవరికో సబ్ కాంట్రాక్ట్ ఇస్తే మాకేంటి సంబంధమంటూ అడ్డగోలుగా మాట్లాడారని పట్టాభి విమర్శించారు.

### చంద్రబాబు ప్రశ్నలకు సమాధానం చెప్పరేంటన్న ప్రశ్నలకు కూడా స్పందించలేదు

గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలో ఇసుక తవ్వకాలకు సంబంధించిన బిల్లులు జయ ప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుతో ఇస్తున్నారని, వాళ్లు అసలు ప్రభుత్వానికి ట్యాక్స్ కడుతున్నారా..జీఎస్టీ చెల్లింపులు చేస్తున్నారా అని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పరేంటన్న విలేకరుల ప్రశ్నల్ని కూడా పెద్దిరెడ్డి దాటవేశారు. జీఎస్టీ చెల్లింపులతో తమకేం సంబంధమని పెద్దిరెడ్డి చెప్పడం నిజంగా సిగ్గుచేటు. ఇసుక అనేది ప్రజల సంపద. దానిపై ఒక కంపెనీ వ్యాపారం చేస్తున్నప్పుడు, ఆ సంస్థ సక్రమంగా పన్నులు కడుతుందో, లేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రి పెద్దిరెడ్డిపై ఉంది. వాస్తవాలు అన్నీ తెలిసి పెద్దిరెడ్డి కావాలనే బుకాయించారని ఆయన మాటల్ని బట్టి స్పష్టంగా అర్థమైందని పట్టాభి అన్నారు.

### పెద్దిరెడ్డి తక్షణమే జవాబు చెప్పాలి

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ జీఎస్టీ రిటర్నుల చెల్లింపులు.. సున్నాలపై పెద్దిరెడ్డి ఏం సమాధానం చెబుతారు?

2021-22 ఆర్థిక సంవత్సరంలో మాకు అందిన సమాచారం ప్రకారం జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ అవుట్ వర్డ్ టాక్సబుల్ సప్లైస్ కింద చూపించిన టర్నోవర్ రూ.637,65,65,192లు (ఆరువందల ముప్పై ఏడుకోట్ల అరవై ఐదు లక్షల అరవై ఐదువేల నూట తొంభైరెండు రూపాయలు). అలానే 2022-23 సంవత్సరంలో చూపిన టర్నోవర్ రూ.783,72,55,114లు (ఏడు వందల ఎనభై మూడుకోట్ల డెబ్బై రెండు లక్షల యాభై ఐదువేల నూట పద్నాలుగు). జేపీ పవర్ వెంచర్స్ సంస్థ జీఎస్టీ రిజిస్ట్రేషన్ నంబర్ 37AAA CJ 6297K1Z0. ఈ జీఎస్టీ నంబర్ ద్వారా జయ ప్రకాశ్ పవర్ వెంచర్స్ రెండేళ్లకు చూపిన మొత్తం టర్నోవర్ రూ.1421,38,20, 306లు (పద్నాలుగు వందల ఇరవై ఒక్క కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై వేల మూడు వందల ఆరు). జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ రాష్ట్రంలో ఇసుకతవ్వకాలకు సంబంధించి రెండేళ్లకు ఏపీ ప్రభుత్వానికి చెల్లిస్తామన్న సొమ్ము రూ.1528.80 కోట్లు. కానీ వాళ్లు చూపించిన టర్నోవర్ రూ.1421.38 కోట్లు. ఈ లెక్కన జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారు రాష్ట్రంలో ఇసుక వ్యాపారం చేసి రెండేళ్లలో రూ.107కోట్లు నష్టపోయారన్నది జీఎస్టీ లెక్కల ద్వారా అర్థమవుతోంది. రాష్ట్రంలో ఇసుక వ్యాపారం చేసి, ఒక సంస్థ రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయిందంటే ఈ రోజున బడికి వెళ్లే పసిపిల్లాడు కూడా నమ్మే పరిస్థితి లేదు. ఇసుక వ్యాపారంచేసి నష్టపోయారని పెద్దిరెడ్డి చెబితే ప్రజలు నమ్మాలి. 2021 మే నెలలో రాష్ట్రంలో ఇసుక తవ్వకాల టెండర్ దక్కించుకున్న జయప్రకాశ్ పవర్ వెంచర్స్, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 11 నెలలకు జీఎస్టీ రిటర్నులు ఫైల్ చేయాల్సి ఉంటే, 5 నెలలకే ఫైల్ చేశారు. 6 నెలలకు సున్నాలు పెట్టారు. 2021 మే, జూన్, జులై, ఆగస్ట్..2022 జనవరి, ఫిబ్రవరి నెలలకు సున్నాలు చూపించారు. ఈ లెక్కన అరునెలల్లో జేపీ సంస్థ రాష్ట్రంలో ఒక్క కేజీ కూడా ఇసుక అమ్మలేదా? ఈ లెక్కలు ప్రజలు నమ్మాలా? 2022-23లో 12 నెలలకు గాను 10 నెలలే జీఎస్టీ రిటర్నులు ఫైల్ చేశారు. ఏప్రిల్, అగస్ట్ నెలలకు సున్నాలు పెట్టారు. సంవత్సరంలో 12 నెలలు, 365 రోజులు విచ్చలవిడిగా ఇసుక అమ్మకాలు జరుపుతూ, ఈ విధంగా సున్నాలు పెట్టడంలోని అంతర్యం ఏమిటో పెద్దిరెడ్డే చెప్పాలి. జీఎస్టీ రిటర్నులకు సంబంధించి సున్నాలు చూపిన జయప్రకాశ్ వెంచర్స్ సంస్థ తీరుకి, క్షేత్రస్థాయిలో జరిగిన ఇసుకతవ్వకాలు, అమ్మకాలకు ఎక్కడా పొంతనలేదని పట్టాభి తెలిపారు.

### విచిత్రాలకే విచిత్రం కాదా?

2021-22, 2022-23 సంవత్సరాల్లో వివిధ నెలల్లో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ చూపించిన టర్నోవర్ ప్రజల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేయక తప్పదు. ఉదాహరణకు 2021 నవంబర్లో కేవలం రూ.58కోట్ల టర్నోవర్ మాత్రమే ఇసుక అమ్మకాల ద్వారా రాష్ట్రంలో సాధించినట్టు, అదే సంవత్సరం సెప్టెంబర్లో కేవలం రూ.62.9కోట్లు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగినట్టు జయప్రకాశ్ సంస్థ తమ జీఎస్టీ రిటర్నుల్లో పేర్కొనడం అత్యంత విడ్డూరం. ఇంకా ఘోరం ఏమిటంటే 2023 జనవరిలో రాష్ట్రంలో ఇసుక అమ్మకాలు అతి తక్కువగా రూ.2,06,65,476లు మాత్రమే జరిగినట్టు అంటే టన్ను రూ.475 చొప్పున లెక్కగడితే కేవలం 43,506 టన్నులు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగాయని చెప్పడం ప్రజలు నోళ్లు వెళ్లబెట్టేలా చేస్తుంది.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ఫైల్ చేసిన జీఎస్టీ రిటర్న్స్‌లో ఇన్‌వార్డ్ సప్లైస్ అనే కాలమ్ కూడా మెన్షన్ చేశారు. ఇతరుల నుంచి రూ.1372 కోట్ల విలువైన ఇసుక కొనుగోలు చేసినట్టు చెప్పారు. 2021-22లో రూ.725 కోట్లు, 2022-23లో రూ.647 కోట్లు మొత్తంగా రూ.1372కోట్లకు కొనుగోలు చేశామని చెప్పారు. అంటే ఆ సంస్థ ఇసుక తవ్వకాలు మరో సంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిందనేది కూడా నిజం. సబ్ కాంట్రాక్ట్ సంస్థ తవ్వకాలు జరిపితే, వారినుంచి జేపీసంస్థ ఇసుక కొనుగోళ్లు జరిపినట్టు వ్యవహారం నడిపారు. మైనింగ్ శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఈ లెక్కలపై ఏం సమాధానం చెబుతారు? మంత్రి పెద్దిరెడ్డి పక్కన కూర్చొని వెకిలి నవ్వులు నవ్వడం కాదు.. టీడీపీ ప్రభుత్వం రాగానే ఒక్కొక్కరి లెక్క తేలుస్తాం. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ నెలవారీగా చేసిన జీఎస్టీ రిటర్నులపై, సదరు సంస్థ వేరే సబ్ కాంట్రాక్ట్ సంస్థ వద్ద ఇసుక కొన్నట్టు చెప్పడంపై మంత్రి పెద్దిరెడ్డి, జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని పట్టాభి నిలదీశారు.

### వాస్తవాలు నిగ్గుతేల్చాల్సిన బాధ్యత పాలకులపై లేదా?

ప్రభుత్వ కాంట్రాక్ట్ పొందిన ఒక సంస్థ జీఎస్టీ రిటర్నుల్లో సున్నాలు పెడుతుంటే, దానిలో ని వాస్తవాలు తేల్చాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి లేదా? జీఎస్టీ చెల్లింపుల్లో రాష్ట్ర వాటా (ఎస్‌జీఎస్టీ) ఉన్నప్పుడు, ఆ వాటా చెల్లించకుండా ఒక సంస్థ తప్పుడు లెక్కలు చెబుతున్నప్పుడు వాటిపై నిజానిజాలు నిగ్గుతేల్చి, సదరు సంస్థను ప్రశ్నించాల్సిన బాధ్యత జగన్ ప్రభుత్వానికి లేదా? జేపీ పవర్ వెంచర్స్ సంస్థ ఏం ఫైల్ చేస్తే అదే నిజమని నమ్ముతారా? జయప్రకాశ్ పవర్ వెంచర్స్ అనే సంస్థ జగన్ రెడ్డి బినామీ సంస్థ కాబట్టి, జీఎస్టీ రిటర్నుల్లో ఎన్ని సున్నాలు పెట్టినా పట్టించుకోరా? ఈ సున్నాల వ్యవహారం వెనుక కచ్చితంగా జగన్ ప్రభుత్వ ప్రమేయం కూడా ఉందనేది సుస్పష్టం. కమర్షియల్ ట్యాక్స్ ఉద్యోగులు.. ఉద్యోగసంఘం నేతలపై కక్ష సాధిం పులకు పాల్పడటం కాదు.. ఆ విభాగానికి సంబం ధించి జరిగే రిటర్నుల దాఖల్లో ఏ కంపెనీ, ఎటువంటి తప్పుడు పనులు చేస్తుందో, ఎవరు వారికి సహకరి స్తున్నారో తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ రెండేళ్లలో చూపించిన టర్నోవర్ రూ.1421.38 కోట్లు మాత్రమే. అంటే కేవలం 2కోట్ల 99 లక్షల టన్నుల ఇసుక మాత్రమే అమ్మినట్టు చెబుతున్నారు. అంటే సంవత్సరానికి కోటిన్నర టన్నులు కూడా అమ్మలేదం టున్నారు. మంత్రి పెద్దిరెడ్డేమో సంవత్సరానికి తక్కువలో తక్కువగా రూ. 2 కోట్ల టన్నులు ఇసుక అమ్మకాలు రాష్ట్రంలో జరుగుతున్నట్టు చెబుతున్నారు. వాస్తవానికి మా నాయకుడు చంద్రబాబు చెప్పినట్టు ప్రతి సంవత్సరం పదికోట్ల టన్నుల ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. తన ధనదాహంతో జగన్ రెడ్డి భారీ యంత్రాలతో ఇష్టానుసారం రీచ్ లలో కోట్ల టన్నుల ఇసుక తవ్వకాలు జరపబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 110 రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించింది. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ ఫైనాన్షియల్ రిపోర్ట్స్, జీఎస్టీ రిటర్న్స్ సహా రాష్ట్రంలో కొన్ని వందల రీచ్ లలో జరుగుతున్న అక్రమ ఇసుకతవ్వకాలపై తక్షణమే సీబీఐ విచారణ జరగాలి. 40 వేలకోట్లు దిగమింగిన ఇసుకాసురుడి మాఫియా ముఠా ఆటకట్టించాలి. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ ఎంతో పారదర్శకంగా జరుగుతున్నాయని బుకాయి స్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి సీబీఐ విచారణ జరిపించమని కేంద్రాన్ని కోరే దమ్ము, ధైర్యం ఉందా అని పట్టాభి సవాల్ చేశారు.

# గూడూరులో భవిషత్‌కి గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ

**- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ -**



గూడూరు (చైతన్యరథం) చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవస్థానం నందు పూజలు నిర్వహించి మోమిడి గ్రామం నందు నాయకులు కార్యకర్తలతో కలసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మా నాయకుడు చంద్రబాబు నాయుడు చేపట్టిన 'భవిషత్‌కి గ్యారెంటీ బాబు గ్యారెంటీ' కార్యక్రమంలో మొదటి రోజుగా ముత్యాలమ్మ వారి దేవస్థానం నందు పూజలు నిర్వహించి మొదలు పెట్టడం చాలా సంతోషంగా ఉంది. నాయకులు కార్యకర్తలతో కలసి మోమిడి గ్రామం నందు పర్యటించారు. మహానాడు వేదికగా మినీ మ్యానిఫెస్టోను ప్రకటించారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి విషయం పై ప్రజలకు వివరించారు. రాబోయే రోజులలో ఈ సైకో పాలనకు స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు U వెంకటేశ్వర రెడ్డి,కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,పార్లమెంట్ ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి,అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి,క్లస్టర్ ఇంచార్జ్ పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి,యూనిట్ ఇంచార్జ్ లు మేఘనూరు వెంకటకృష్ణయ్య,మూగ శంకరయ్య,అన్నం మునిశేఖర్ గౌడ్, పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు, మండల BCసెల్ అధ్యక్షులు మేకల కుమార్, SC సెల్ అధ్యక్షులు చిట్టేటి శ్రీనివాసులు,మైనారిటీ అధ్యక్షులు జాకీర్, మహిళా అధ్యక్షులు నెలటూరు సుప్రజ,నాయకులు కృష్ణా రెడ్డి, అనిల్,వెంకటరమణ, విక్రమ అశోక్,పార్లమెంట్ BC సభ్యులు తీగల సురేష్, కోట MPTCలు దారా సురేష్, శంసుద్దిన్,నియోజకవర్గ SC అధ్యక్షులు పెంచలయ్య, కోట మండల SCసెల్ అధ్యక్షులు మురళి, మండల BLAలు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు లేదాయా, రైతులకు కునుకు రాదయా!

రుతువుల్లో కురవాల్సిన వానలు మొహం చాటేశాయి. వాయుగుండాలు, అల్పపీడనాలు ఏర్పడితే తప్ప వర్షాలు కురిసే పరిస్థితి కనపడటం లేదు. రుతుపవన విరామంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కురవాల్సిన సమయంలో వర్షాలు కురవక పోవడం, పడాల్సిన వర్షం అంతా ఒకే నెలలో గుమ్మరించి పోవడం వంటి పరిణామాలు సాగుకు శరాఘాతంగా మారాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి మూడు నెలలు గడిచాక కూడా ఖరీఫ్ సాగు నిస్తేజంగానే ఉంది.ఈ ఏడాది ఆలస్యంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన రుతుపవనాలు బలహీనంగా కొనసాగుతున్నాయి. ఎల్ నినో ప్రభావమని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎన్నో ఆశలతో ఖరీఫ్ కి సిద్ధమైన అన్నదాతల ఆశలను రుతుపవనాలు ఆవిరి చేశాయి. ఈసారి రుతుపవనాలు ఆలస్యంగా రావడం, వచ్చినా ఎక్కువ రోజులు విస్తారంగా వర్షాలు కురక పోవడంతో రైతులు విత్తనం వేయలేకపోయారు. వ్యవసాయం జూదంగా మారింది. ప్రకృతి వైపరీత్యాలకు పంట దెబ్బతినడమో, లేక గిట్టుబాటు ధర లేక రైతు ఏటా నష్టపోతూనే ఉన్నాడు. ప్రతి యేటా జూన్ 1నుంచి ఖరీఫ్ సీజన్ మొదలవుతుంది. వర్షం లేక విత్తు పడక పోవడంతో పంటలు సాగు చేయలేక రైతులు అవస్థలు పడుతున్నారు. అడపా, తడపా కురిసిన తొలకరి వర్షాలకు వేసిన పంటలు ఇప్పుడు ఎండలకు ఎండిపోతున్నాయి. ఒక్క ఆగస్టు నెలలోనే 60 శాతం వానలోటు ఉన్నట్లు సమాచారం. దీని వల్ల ముఖ్యంగా మెట్ట పంటల పరిస్థితి దారుణంగా వుంది. రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో 25 నుంచి 60 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు దాటినా పంటల సాగు 60 శాతం దాటలేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 86 లక్షల ఎకరాల్లో పంటలు వేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 51 లక్షల ఎకరాల్లోనే పంటలు వేసినట్లు సమాచారం. దాదాపు 35 లక్షల ఎకరాలు బీడుగానే మిగిలి పోనున్నట్లు సమాచారం. గత ఖరీఫ్ లో ఆగష్టు నాటికి నమోదు అయిన విస్తీర్ణంతో పోలిస్తే దాదాపు ఈ ఏడాది 17లక్షల ఎకరాల సాగు తగ్గింది. ఆగష్టు పూర్తీ అయినా ప్రాజెక్టుల్లోకి నీరు చేరలేద. నీటి కొరతతో రాయలసీమ కరువు కోరల్లో చిక్కుకొన్నది. వర్షాభావ పరిస్థితులు వల్ల రాష్ట్రంలోని జలాశయాలన్నీ అడుగంటాయి. అధిక ఉష్ణోగ్రతతో, విద్యుత్తు కోతలతో రైతులు విల, విల లాడుతున్నారు. ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వానలు కురిస్తే తన ఘనతగా డప్పు కొట్టుకొనే సియం జగన్ రెడ్డి రాష్ట్రంలో ఏర్పడ్డ కరువును ఎదుర్కొని రైతాంగాన్ని ఆదుకోవడంపై నోరుమెదడం లేదు. భారీ వర్షాలు కురవాల్సిన సమయంలో ఎండలు విపరీతంగా కాస్తున్నాయి.

పాలకుడు చిత్త శుద్ధితో పాలిస్తే దేవుడు కరుణిస్తాడని, నెలకు మూడు వానలు పడతాయని జగన్ ప్రజావేదిక సభల్లో స్వోత్కర్షకాలు వినిపిస్తారు కదా, తన పాలనలో కరువు ఆనవాళ్లే లేవని, నాలుగేళ్ల పాలనలో కరువు మండలాలే ప్రకటించలేదని గొప్పగా కీర్తించుకొన్నారు కదా? ఇప్పుడు రాష్ట్రం ఎందుకు కరువు కోరల్లో చిక్కుకున్నది? వర్షాలు పడినప్పుడు నీ గొప్ప అయినప్పుడు?వర్షాలు పడనప్పుడు మీకు భాద్యత లేదా? వర్షాలు పడినా పకృతిని కూడా రాజకీయానికి వాడుకోన్న ఘనుడు జగన్ రెడ్డి. నేడు 400 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడాయి. దీనికి ఏమి సమాధానం చెబుతారు? చంద్రబాబు వస్తే కరువు వస్తదని ప్రచారం చేస్తారు కదా వైసిపి నాయకులు? ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితులకు ఏమి సమాధానం చెబుతారు? రాష్ట్రంలో 679 మండలాలుండగా 400 మండలాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి.వాటిల్లో 42 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. ఖరీఫ్ సీజన్‌లో మూడు మాసాలు ముగిశాయి. ఖరీఫ్ పంటల సాగుకు ఇంకా నెల రోజుల మాత్రమే సమయ ముంది. ఇప్పటికి సీజన్‌లోసగమే సాగైంది. వర్షం కోసం రైతులు కళ్ళల్లో వత్తు లేసుకొని ఎదురు చూస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరిసాగుపై తీవ్ర ప్రభావం పడు తున్నది. వర్షాభావ పరిస్థితులు రైతాంగం కంట నీరు తెప్పిస్తున్నాయి. నీరు లేక నారు మడులు ఎండి పోతుండడంతో రైతన్న దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. గత నెల రోజులుగా వేసవిని తలపించేలా ఎండలు కాస్తుండడంతో భూములు బీటలు వారి వేసిన నాట్లు ఎండిపోతున్నాయి. ఇప్పుడు ఊడుపు లకు సిద్ధమైన నారుమళ్ల పరిస్థితి అలానే ఉంది.ఈ వర్షాభావ పరిస్థితుల్లో అవసరమైన సాగునీరు అందక, వర్షాలు కురవక వేల హెక్టార్లు వరినాట్లకు నోచుకోక బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. వరిసాగు అదును పోతుండడంతో రైతులు అపరాలు సాగు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. అయితే ఇందుకు అవసరమైన విత్తనాలు రాయితీపై అందించేలా ప్రభుత్వ చర్యలు లేవు. దీంతో వరి సాగుకు నోచక, అపరాలతోనైనా కొంత మేర ఆర్థికంగా నిలదొక్కుకుందా మనుకుంటున్న రైతులకు ఆ అవకాశం లేకుండా పోయింది. వర్షాలు కురిస్తే వరిసాగుకు అనుకూలమని ఆశగా ఎదురుచూస్తున్నారు.వర్షాభావం వలన మెట్ట సేద్యం బాగా తగ్గింది. వేరుశనగ, ఇతర నూనెగింజలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, చివరికి పత్తి సాగు తగ్గింది. వేరుశనగకు అదను ముగిసింది. ఆ పంట సాగు ఇక రైతులు వేసే పరిస్థితి లేదు. డెల్టా కాల్వలకు ముందుగా నీరు వదిలినప్పటికీ వరి నాట్లు మందకొడిగానే సాగుతున్నాయి. ప్రధాన రిజర్వాయర్ల లో నీటి నిల్వలు అడుగంటాయి. కృష్ణా నదిలో నీటి నిల్వలు లేనందున కృష్ణా డెల్టాకు నీరిచ్చేందుకు మూడేళ్లుగా ముట్టుకొని పట్టిసీమ ఎత్తిపోతల నుంచి ప్రకాశం బ్యారేజికి గోదావరి జలాలను తరలిస్తున్నది ప్రభుత్వం.

సెప్టెంబర్‌లో సమృద్ధిగా వర్షాలు పడి ప్రధాన జలాశయాలు నిండి ఆ జలాశయాల నుంచి నీటి విడుదల చేస్తే సెప్టెంబరు 15 వరకు వరి నాట్లు వేస్తే తప్పా సాగు లక్ష్యాన్ని చేరుకునే అవకాశం లేదు. సెప్టెంబరులో వర్షాలు కురిసినా ఖరీఫ్ పంటల సాగు కష్టమేనని రైతులు అంటున్నారు. ఎట్లాగూ పత్తి సాగుకు తరుణం మించిపోయింది.ఆలస్యంగా పత్తి నాటితే నవంబరు, డిసెంబరు నెలల్లో తుపాన్లు వస్తే పంటంతా నాశనమైపోతుందని రైతులు అంటున్నారు. అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజల సాగును పెంచాలన్నా వాన లేదా నీటి తడులు అవసరం. ఎండ తీవ్రత పెరగడంతో తెగుళ్ల బారిన పడిన ప్రస్తుతం సాగులో ఉన్న మెట్ట పంటలు చేతికొస్తాయన్న నమ్మకం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇదే విధంగా వర్షాభావ ప్రభావం కొనసాగితే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేస్తామని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ప్రకటించినా. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రాయితీ విత్తనాల పంపిణీకి ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికా సిద్ధం చెయ్యలేదు. సెప్టెంబరు నెల కూడా ముగిసిపోతే ఖరీఫ్ సీజన్ ముగిసిపోయి, నైరుతి రుతు పవనాలు కూడా తిరోగమనం బాట పడతాయి. మాములుగా అక్టోబరులో ఖరీఫ్ పంటల కోతలు మొదలవుతాయి. కానీ ప్రస్తుతం సాగులో ఉన్న పంటల్ని పరిశీలిస్తే దిగుబడులు సగానికి సగం కూడా వచ్చే పరిస్థితి లేదు. ఒక వైపు 40% పంటలు సాగు కాకపోవడం, మరో వైపు దిగుబడులు తగ్గితే ఆహార ధాన్యాలు సహా అన్ని ఉత్పత్తుల ధరలూ పెరిగే అవకాశముందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఖరీఫ్ అరంభమై మూడు నెలలు దాటినా వర్షాలు లేక రైతు లోకం ఆందోళన చెందుతుంటే వర్షా భావ పరిస్థితులను కనీసం సమీక్ష చెయ్య లేదు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.అన్న దాతలు ఎలా బ్రతకాలని ఆందోళన చెందుతూ, కళ్ల నిండా నీళ్లు నింపుకొని వర్షం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌కి ఖరీఫ్ ప్రధానమైనది కావడంతో రైతులు కంటిమీద కునుకు లేకుండా ఆందోళన చెందుతున్నారు ఎలా బ్రతకాలని, రాష్ట్రమంతా వర్షాభావమే. జూన్‌లో వర్షాలు పడితే రాయలసీమలో వేరుశనగ, కోస్తాలో పత్తి, పెసర, నువ్వు, కంది వంటి ఇతర మెట్ట పంటలు అధిక విస్తీర్ణంలోసాగు చేస్తారు. ఆగష్టు ఆఖరు వరకు వర్షం లేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు రైతులు సిద్ధ పడినా వర్షాలు లేవు. గతేడాది అనుకూలంగా వర్షాలు పడినా ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణంలో ఆరు లక్షల ఎకరాల్లో విత్తనం పడక బీడు పద్దాయి భూములు. ఖరీఫ్-రబిలలో పది లక్షల ఎకరాల్లో పంటలు వెయ్యలేదు. వాతావరణం అనుకూలంగా వున్న సమయంలో సాగు విస్తీర్ణం ఆ విధంగా పడిపోతే ఈ ఏడాది వర్షాభావం వల్ల ఎన్ని లక్షల ఎకరాలు బీడు భూములుగా మారనున్నాయో చెప్పలేము.వర్షా భావ పరిస్థితులను అంచనావేసి కనీసం రైతులకు ఏమి చెయ్యాలో సమీక్ష చెయ్యలేదు ప్రభుత్వం. గత ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గినా దానికి కారణాలు అన్వేషించలేదు. వర్షాభావం వ్యవసాయరంగంలో ప్రమాదఘంటికలు మోగిస్తున్నా. రాజకీయ ప్రణాళికాలే తప్ప రైతు ప్రణాళికలు తెలియవు జగన్ రెడ్డికి. వర్షాభావాన్ని ఎదుర్కొని రైతులను ఆదుకొనేందుకు సన్నద్ధతపై దృష్టి పెట్టి రైతన్నను రక్షించే కార్యక్రమం చేపట్టకుండా రానున్న ఎన్నికల్లో తనను రక్షించు కొనే కార్యక్రమాలు చేపడుతున్నారు. వర్షాభావ పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం అంతగా ప్రాధాన్యత ఇచ్చినట్లు కనపడటం లేదు. సెప్టెంబర్‌లో వర్షాలు పడితే ప్రత్యామ్నాయ పంటలు వేయాలంటే రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు, సబ్సిడీపై అందించి రైతులను ఆదుకోవాలి.కరువు కోరల్లో చిక్కుకొన్న రైతాంగాన్ని ఆదుకొనేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.

## నరసాపురంలో తెదేపా ఓట్లు 10 వేలు తొలగించాలని బీఎల్‌ఓలపై వైసీపీ నేతల ఒత్తిడి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): తెదేపా సాను భూతిపరుల ఓట్లు వేల సంఖ్యలో తొలగించేలా బీఎల్ఓలపై అధికార పార్టీ నేతలు ఒత్తిడి తీసుకొస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఆయన శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికా రికి ఒక లేఖలో ఫిర్యాదు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గంలో తెదేపా సానుభూతిపరుల ఓట్లు 10 వేలు తొలగించాలని బీఎల్‌ఓలపై అధికార వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై నరసాపురం టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు ఇప్పటికే నరసాపురం సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేశారన్నారు. ఫారం -7 దరఖాస్తులపై దృష్టి సారించి అక్రమాలకు పాల్పడుతున్న బీఎల్‌ఓలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల అధికారులు రాజకీయ ఒత్తళ్ళకు లోనుకాకుండా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చర్యలు తీసుకోవాలని అశోక్ బాబు కోరారు.

## తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100కుట్టు మిషన్ల పంపిణీ



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ద్వారా తెలుగురాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేస్తున్న సేవలకు తోడుగా తానా తరపున కూడా సేవ, సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తెలిపారు. గురువారం సాయంత్రం బెంజిసర్కిల్ సమీపంలోని ఎస్.వి.ఎస్ కళ్యాణమండపంలో పుట్టగుంట వీరభద్రరావు జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు తానా ఫౌండేషన్ ట్రస్టీ పుట్టగుంట సురేష్ ఆర్థికసహాయంతో 100 మంది మహిళలకు 100 కుట్టు మిషన్లను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే రాఖీ పండుగను పురస్కరించుకుని గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శశికాంత్ వల్లేపల్లి మాట్లాడుతూ తెలుగువారిగా పుట్టి అమెరికాలో స్థిరపడి తెలుగురాష్ట్రాలోని ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది కూడా ఐ-క్యాంపులు, మెడికల్ క్యాంపులతో పాటు రవి సామినేని సహకారంతో ఆదరణ ద్వారా అనేక మందికి ట్రై సైకిల్స్ అందజేసినట్లు తెలిపారు. ఇక్కడ గద్దె రామమోహన్ వేలాది మందికి ఇటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని, ఆయన సేవలకు తోడ్పాటు అందించేందుకు పుట్టగుంట సురేష్ రూ.6 లక్షల 50 వేలతో కుట్టు మిషన్లు అందజేశారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు వారికి స్వయం ఉపాధి చేసుకునేందుకు తానా ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. జన్మభూమికి సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతో సేవలు చేస్తున్న అంతర్జాతీయ సంస్థ తానా అన్నారు. తానా వారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక మంది పేదలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, అలాగే వైద్య ఖర్చులు అందిస్తున్నారని, ఎటువంటి స్వార్థం లేకుండా ఇటువంటి సేవలు చేస్తున్న తానా వారి సేవలు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని పుట్టగుంట వీరభద్రరావు జ్ఞాపకార్థం ఇంత పెద్దఎత్తున కుట్టుమిషన్లు అందజేసిన పుట్టగుంట సురేష్ కు తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపుకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, పుట్టగుంట రమేష్, చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, రాయి రంగమ్మ, నందిపాటి దేవానంద్, ఎం.దేవేంద్ర, రత్నం రమేష్, చిప్పాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# నిధులు అడిగితే.. మెడపట్టి ఈడ్చుకు పోతారా?

**- పోలీసుల తీరుపై మండిపడ్డ వై.వీ.బీ రాజేంద్రప్రసాద్**

బంగారుపాళ్యం (చైతన్యరథం) : చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోకా ప్రకాష్ నాయుడుపై పోలీసుల దాడిని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. కోకా ప్రకాష్ నాయుడుపై దాడి చేసిన సీఐని వెంటనే సస్పెండ్ చేయకపోతే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలకు పిలుపునిస్తామని వై.వీ.బీ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన మా గ్రామపంచాయతీ నిధులు మాకు ఇవ్వమని అడిగితే పోలీసులతో మా సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షునిపై దాడి చేయిస్తారా? అని ఏపీ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మండిపడ్డారు. 14,15వ ఆర్థిక సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు పంపించిన రూ.8,629 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించడం దుర్మార్గమన్నారు. పోలీసులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ మా సర్పంచుల జోలికి వస్తే మా తడాఖా ఏంటో చూపిస్తామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.





అప్పులపాలయ్యాం... బిచ్చం వేయండి : ప్రకాష్ నాయుడు

బంగారుపాళ్యం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఎంపీపీ అమరావతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జడ్పీ టీసీ సభ్యుడు సోమ శేఖర్, అధికారపార్టీ నాయకులు వచ్చారు. మధ్యాహ్నం 3.15 గంటలకు చిరిగిన దుస్తులు, చేతిలో పాత్రతో ప్రకాష్ నాయుడు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిధులను తీసుకున్నందున వీధిదీపాలకు మరమ్మతులు చేయలేకపోతున్నామని, బ్లీచింగ్ చల్లలేకపోతున్నామని వాపోయారు. తన పంచాయతీ అభివృద్ధికి భిక్షం వేయాలంటూ వేదిక పైనున్న వారిని అడిగారు. దీంతో ఆయన్ను బయటకు పంపాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు. సీఐ నాగరాజరావు దురుసుగా ప్రవర్తిం చడంతో ప్రకాష్ నాయుడి దుస్తులు మరింత చిరిగాయి. పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించి స్టేషన్కు తీసుకెళ్లగా ప్రకాష్ నాయుడు స్పృహతప్పి పడిపోవడాన్ని గుర్తించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. దాంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మురళీమోహన్ కార్యకర్తలతో కలిసి స్టేషన్కు చేరుకున్నారు. సీఐని సస్పెండ్ చేయాలంటూ చిత్తూరు పలమనేరు రోడ్డుపై బైఠాయించారు. మెరుగైన చికిత్స కోసం టీడీపీ నాయకులు ప్రకాష్ నాయుడిని వేలూరులోని సీఎంసీ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## వైసీపీ పార్టీ అణిచివేతే మా తిరుగుబాటు

**- అణచివేత అధికమైతే ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుంది**

**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం) : కాకాని నగర్ నందు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో మాట్లాడుతూ.. అరెస్టులతో మా గొంతు నొక్కలేవు జగన్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యన్నపాత్రుడు అరెస్ట్ సైకో పాలనకి పరాకాష్ట. అయ్యన్న వ్యాఖ్యలే రెచ్చగొట్టే వ్యాఖ్యలు అయితే సీఎం గా ఉండి జగన్, వైసీపీ నేతల వ్యాఖ్యలను ఏమి అనాలి? వైసీపీ నాయకులు, మంత్రుల బూతులు పోలీసులకు ప్రవచనాల్లా వినిపిస్తున్నాయా? రాజ్యాంగ చట్టసభలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వారి సతీమణిని, కుటుంబ సభ్యులను అవమానిస్తే అది నేరం కాదా. ఆనాడు ఏమైపోయారు ఈ పోలీస్‌లు అని ఆమె దుయ్యబట్టారు. రాజారెడ్డి రాజ్యాంగంలో అధికార పార్టీ నాయకులకు ప్రత్యేక హక్కులు కల్పించారా? ప్రజల గళాన్ని వినిపిస్తున్న అయ్యన్న అరెస్ట్‌ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తుకోసం టీడీపీతో కలిసి అడుగులు వేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు**

గణేకల్లు (చైతన్యరథం) : రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలన్న, యువతకు నిరుద్యోగ సమస్యలు తీరాలన్న, అన్నిరంగాల వారికి అభివృద్ధి పథంలో నడవాలన్న టీడీపీతో కలిసి అడుగులు వేయాలని ఆదోని టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కె. మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదోని టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కె. మీనాక్షినాయుడు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రజలకు- టీడీపీ అంటేనే సంక్షేమం, ప్రగతి. పార్టీ చిహ్నమైన సైకిల్ రెండు చక్రాల్లో ఒకటిసంక్షేమం, మరొకటి అభివృద్ధి అని మాజీ ఎమ్మెల్యే కె. మీనాక్షీనాయుడు అన్నారు. కాని నేడు రాష్ట్రం అధ:పాతాళానికి పడిపోయిందని భస్మాసురపాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక బాధపడుతున్నారని, మహిళా సాధికారత, భద్రతా అటకెక్కిందని అన్నారు. పెట్టుబడుల ఊసే లేదు .. నిరుద్యోగం సమస్య పెరిగిపోయింది. బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయి అంటూ మీనాక్షినాయుడు తెలియజేశారు. 45 రోజులపాటు జరుగు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ కార్యకర్తలు పాల్గొననున్నారు.



ప్రతిఇంటికి వెళ్లి, 45 రోజులుపాటు కొనసాగిస్తూప్రచార కార్యక్రమంలో ఆర్థికపరిపుష్టి, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, మమ్మల్ని ఆదరించండి... ఆశీర్వదించండి అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగస్వామినాయుడు, బుద్ధారెడ్డి.ఆరేకల్లు రామకృష్ణ, అయ్యన్న, మాభాష, బాబునాయుడు. అశ్వాత్ రెడ్డి. గణేకల్లుగ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు ముకయ్య,విరుపాక్షి ,ఎల్లప్ప,జెసి బంగారయ్య, రంగస్వామి, కిష్టప్ప, బాబు, బంగారయ్య అలానే కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నవాడ మినగల్లు రోడ్డు మీద దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్

**- ఈ రోడ్డు వేసే దమ్ము ప్రసన్నకు ఉందా..?**

**- నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి**



జొన్నవాడ (చైతన్యరథం) : ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో బాగంగా మినగల్లు పంచాయితి సందర్శించిన కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి దారిలో ఉన్న జొన్నవాడ మినగల్లు లింక్ రోడ్డు అధ్వాన్న పరిస్థితి చూసి ప్రసన్న కుమార్ రెడ్డికి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే గా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఉన్న సమయం లో ప్రజలు రైతుల అవసరాల కోసం ఈరిద్దును తారు రోడ్డుగా వేయడం జరిగింది అని కానీ నేడు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి గ్రావెల్, ఇసుక మాఫియాకు ఈరోడ్డు గుంటలు పడి గ్రావెల్ రోడ్డు కంటే దారుణంగా మారిందని కేవలం ప్రసన్న ధన దాహానికి ఈ రోడ్డు నాశనం అయ్యిందని తెలిపారు. దోచుకుని దాచుకున్న దాంట్లో 5 శాతం కర్చు పెడితే సిమెంట్ రోడ్లు వేసుకోవచ్చు అని ఇప్పటికైనా ప్రసన్న కుమార్ రెడ్డి ఈరోడ్డు వేయగలరా లేదా చెప్పాలని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



**- పసుపు కండవా కప్పి సాదరంగా ఆహ్వానించిన శావల దేవదత్**

**వేమిరెడ్డిపల్లి (చైతన్యరథం)** : విస్సన్నపేట మండలం, వేమిరెడ్డిపల్లి తండా వాసులు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. 10 కుటుంబాల సభ్యులు తిరువూరు తెదేపా ఇంచార్జ్ శావల దేవదత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మాకు సరిగా అందకపోవటంతోనే పార్టీ మారాల్సి వచ్చింది. స్థానిక వైసీపీ నాయకులు పనితీరు నచ్చకపోవడంతోనే పార్టీ మారేమని తెలిపారు. అజ్మీర్, రాందాస్, ప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మి, అరుణ, సుభద్ర, మానస, నాగరాజు, అనూష సాయి బాణావతు వినోద్ కుమార్ అజ్మీర రామకృష్ణ బాణావతు మురళీకృష్ణ చిలకమ్మ మహేష్ నాయక్ రమేష్, నాయక్, స్వప్న, బుడుగు పోయిన పాపారావు, బాలమ్మ, నాగనందిని, దేవి తార, రమణి, కేశ్య కళ్యాణి, లక్ష్మి, అజ్మీర, ఏడుకొండలు కుమారి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాల్, రాయల సుబ్బారావు, తోరి కృష్ణ, వత్తియ్య రవి, భూక్యా కృష్ణ, బుడగపోయిన వాసు, కొమ్మినేని ఆచారి పాల్గొన్నారు..

## నియోజకవర్గంలో విధివిధానాలపై క్లస్టర్ ఇంచార్జుల సమావేశం

**- టీడీపీ అబ్జర్వర్ గౌసుముద్దీన్**

**కమలాపురం (చైతన్యరథం)** : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పుత్తా నరసింహారెడ్డి ఆదేశానుసారం, కమలాపురం నియోజకవర్గం టీడీపీ అబ్జర్వర్ గౌసుముద్దిన్ నాయకులతో కలిసి ఓటర్ వెరిఫికేషన్, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం విధివిధానాలు, ప్రజలలోకి ఎలా తీసుకు వెళ్ళాలని ఆయన తెలియజేశారు. అలాగే మన పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇంఛార్జిలు టెక్నాలజీ ఉపయోగించి ఎలా ముందుకు తీసుకువెళ్ళాలి అనే వాటి మీద సమావేశం ఏర్పాటు చేసి మాటాడటం జరిగింది. ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు కమలాపురం మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, జిల్లా టీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, మండల రైతు అధ్యక్షులు రవీంద్రా రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రమణా రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, శేషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబే షూరిటీ

**- బండారు సత్యానందరావు**



**వాడపల్లి (చైతన్యరథం)** : రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు షూరిటీ అని ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. వాడపాలెం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ది అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు హామీ పత్రాలను అందించామని తెలిపారు.

అన్నదాత, యువగళం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి లబ్దితో తెలుగుదేశం పార్టీ భరోసా ఇస్తుందని తెలిపారు. క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్‌లు వారివారి పరిధిలో వీటిని వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న గోరంట్ల



పోతవరం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర 201వ రోజు గోపాలపురం నియోజకవర్గం పోతవరం గ్రామం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గోరంట్ల రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై చర్చించి యువగళం పాదయాత్రకు తమ మద్దతుగా సంఘీభావం తెలిపారు. వారి వెంట రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు,రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్న అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- యశ్వంత్‌రెడ్డి మండిపాటు



తిరుపతి (చైతన్యరథం) : టీడీపీ సీనియర్ నేత పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు అరెస్ట్‌పై తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో సెక్రటరీ యశ్వంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అయ్యన్నపై అక్రమ కేసులతో వేధింపులను అధినేత ఖండించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుణ పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే, ప్రశ్నించే అయ్యన్నపై అక్రమ అరెస్టుతో కక్ష సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వంపై అయ్యన్న విమర్శలే నేరమైతే.. మంత్రులు, వైసీపీ నేతలు రోజూ చేస్తున్న వ్యాఖ్యలకు వారిని జీవితాంతం జైల్లో పెట్టాలన్నారు. అసమర్థ, మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారని... ధైర్యం ఉంటే విమర్శలకు సమాధానం చెప్పాలని అన్నారు. జగన్ చేస్తున్న తప్పులు, నేరాల్లో ఇలా పోలీసులు భాగస్వాములు అయితే ఆ అధికారులు తీవ్ర మూల్యం చెల్లిస్తారు అంటూ యశ్వంత్ రెడ్డి హెచ్చరించారు.



ఆత్మగౌరవ యాత్ర మొదలుపెట్టి నేటికీ పది సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా దాచేపల్లి మండలం పొందుగుల గ్రామంలో ప్రెస్ మీట్‌లో పాల్గొని, అనాడు అత్మగౌరవ యాత్రలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపి, "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ప్రారంభించిన గురజాల మాజీఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు..

# చంద్రబాబునాయుడే గ్యారంటీ

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ చంద్రబాబు నాయుడేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబునాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలను వచ్చే ఎన్నికల్లో అమలు చేస్తామని ప్రజలకు బాండ్ పేపరును కూడా అందచేస్తున్నామని చెప్పారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా 14వ డివిజన్ దర్శిపేటలో పర్యటించి ప్రజలకు బాండ్ పేపర్లు అందచేసే కార్యక్రమం మొదలైంది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ముఖ్యమంత్రి జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించడంతో పాటుగా ఆ పథకాల వల్ల ఆ కుటుంబానికి జరిగే లబ్ధిని గణాంకాలతో సహా వివరిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ-ఇది బాబు గ్యారంటీ పేరుతో ముద్రించిన బాండ్ పేపర్లను వారికి అందచేశారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీ చేపట్టని ఒక కొత్త కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టిందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వివరిస్తూ బాండ్లను ముద్రించిన ఆ కుటుంబానికి అంద చేస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ బాండ్ పేపర్ను తెచ్చి ఈ పథకాన్ని తమకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించవచ్చునని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించ లేదన్నారు. ఆనాడు ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలనే నేటికి అమలు చేస్తున్నారని, సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ ప్రారంభం అయిన తర్వాత మొదలైందన్నారు. జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి రాగానే ఫించను మొత్తాన్ని నెలకు రూ.3 వేలు ఇస్తానని చెప్పాడని, ఇప్పటికీ నెలకు మూడు వేలు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా మద్యనిషేదం అమలు చేస్తానని, మద్యనిషేదం అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని చెప్పిన జగన్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వచ్చి ప్రజలను ఓట్లు అడుగుతార న్నారు. చంద్రబాబునాయుడు తాము అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బాండ్ పేపర్పై చంద్రబాబు నాయుడు సంతకం చేసి ఇస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, గరికపాటి శ్రీనివాస్ (బద్రి), చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్ను పాటి ఉషారాణి, దాసరి గాబ్రియేలు, చెరుకూరి సాంబయ్య, కర్ణా రమేష్, రాధారపు యల్లబాబు, అన్నాబత్తుల బాబీ, మల్లెల రామకృష్ణ, కోనేరు రాజేష్, వై.దేవేంద్ర, చిట్టా నిర్మల, శోభారాణి, ఆరే మాధవి, పఠాన్ హయాతా ఖాన్, చెన్నుపాటి సాంబయ్య, కైలా రమేష్, నాజర్ వలీ పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక.. పచ్చని చెట్లను నరికి వేస్తారా

- యల్లనూరు, పుట్లూరు విష సంస్కృతిని ధర్మవరంకి తెచ్చారు
- ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోరా
- తాడిమర్రిలో చెట్లు నరికివేతపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



ధర్మవరం (చైతన్యరథం) : యల్లనూరు, పుట్లూరు ప్రాంతంలో మీరు మొదలు పెట్టిన విష సంస్కృతిని ధర్మవరం ప్రాంతానికి తీసుకొచ్చారని.. తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిమర్రి మండలంలో టీడీపీ ఎస్సీ సెల్ నేత గణేష్‌కు సంబంధించిన చీనీచెట్ల నరికివేతపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గణేష్ పొలాన్ని పరిశీలించారు. చెట్లు నరికివేతకు సంబంధించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. మూడు నెలల క్రితం తాడిమర్రి ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి అనుచరులు 3వందల చీనీ చెట్లు నరికివేశారన్నారు. ఇప్పుడు మరో 150చెట్లను నరికి వేశారని శ్రీరామ్ మండిపడ్డారు. ఇదంతా కేవలం గణేష్ పై రాజకీయ కక్షతోనే ఇలా చేశారని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా గణేష్ పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని.. అయిన ప్పటికీ ఆయన టీడీపీ వైపు ఉండటాన్ని జీర్ణించుకోలేక పచ్చని చెట్ల పై విషం చిమ్ముతున్నారన్నారు. మొదట చెట్లు నరికినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. కనీస స్పందన లేదన్నారు. దీనిని అలుసుగా తీసుకుని ఇప్పుడు మరోసారి ఇలాంటి ఘటనలకు పాల్పడ్డారన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పోలీసులు ఉన్నది ప్రజలను కాపాడేందుకా.. లేక వైసీపీ నేతల అరాచకాలకు అండగా ఉండటానికా అంటూ నిలదీశారు. ప్రత్యేకించి ఇక్కడ ఎస్ఐ వచ్చినప్పటి నుంచి ఇలాంటి చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో యల్లనూరు, పుట్లూరు మండలాల్లో ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు ఇలాంటి చెట్లు నరికే సంస్కృతిని తీసుకొచ్చారన్నారు. అయితే కాలం మారి ఈ విష సంస్కృతి దూరమైందన్నారు. కానీ ధర్మవరం నియోజక వర్గంలో ముఖ్యంగా తాడిమర్రిలో దీనిని మళ్లీ మొదలుపెట్టారన్నారు. ఇది ఎవరు చేసినా.. ఏ పార్టీ వారు చేసినా తప్పేనన్నారు. గొప్ప గొప్ప మాటలు చెప్పే ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇలాంటి విషయాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మీ పార్టీ నాయకులు ఇలా పచ్చని చెట్లను నరుకుతూ పోతుంటే.. మీరు వారిని మందలించరా అని నిలదీశారు. ఇవన్నీ చూస్తుంటే మీరే చేయిస్తున్నారన్న అనుమానం కల్గుతోందన్నారు. గ్రామాల్లో నెలకొన్న చిన్నచిన్న రాజకీయ స్పర్ధలకు ఇలాంటి ఘటనలు చేయడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటికైనా పోలీసులు దీనిపై చర్యలు తీసుకుని చెట్లు నరికిన వారిని అరెస్ట్ చేయకపోతే.. ప్రత్యక్ష ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- శ్రేణులకు గొల్ల నరసింహయాదవ్ పిలుపు

తిరుపతి (చైతన్యరథం) : పార్టీ శ్రేణులు నేటి నుంచి 45 రోజుల పాటు తిరుపతి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని గ్రామాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేరువ చేయాలని, టీడీపీ అధినేత చంద్రబాబు సంతకంతో కూడిన హామీపత్రాన్ని ఇంటింటికి ఇచ్చి వారికి కలిగే సదుపాయాలను తెలియజేయాలని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ కోరారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి తిలోదకాలిచ్చి, నిర్మాణరంగాన్ని కుదేలు చేసిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ఏమాత్రం పెంచక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. ఈ సమయంలో మీ భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అధికారం లోకి వచ్చిన అనంతరం చేపట్టబోయే హామీల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ నాయకులపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని... అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్న పోలీసులు... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నరసింహ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర సుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, దంపుర్ భాస్కర్‌యాదవ్, ఊక విజయ్‌కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, చేజర్ల మనోహర్ ఆచారి, మునిశేఖర్ రాయల్, యశ్వంత్‌రెడ్డి, కుమార్ అమ్మ, సింధుజ, తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం): పట్టణంలో పాతపేట నందు డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్వర్యంలో నిర్వహించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకంలోని ప్రతి ఒక్కటి అర్హులైన వారందరికీ అందివ్వడం బాబు గ్యారెంటీ అని అన్నారు. అదేవిధంగా ప్రజల వివరాలు టెలిగ్రాం బాట్‌లో రిజిస్టర్ చేసుకొని భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ పత్రమును అందించారు. వార్డు నాయకులు : జీవన్, చంద్ర ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు ,యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# ప్రగతికి ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

- విధ్వంస ప్రభుత్వాన్ని గద్దె దింపాలి
- మానుకొండవారిపాలెంలో టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం

చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రగతికి ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతోనే సాధ్యమని, టీడీపీతోనే రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని.. ఒక ఛాన్స్ పేరుతో తప్పు చేశామని.. దాన్ని సరిదిద్దుకోవడానికి ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెంలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు గ్రామస్థులు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. ప్రత్తిపాటికి మహిళలు రాఖీలు కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు ప్రత్తిపాటి ప్రోత్సాహకం పంపిణీ చేశారు. 2022-23 ఏడాదికి గాను మొత్తం 87 మంది పాడి రైతులకు రూ.10,49,000 బోనస్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ



వైసీపీ పాలనలో పంచాయతీలకు నిధులు లేకుండా చేశారని, చివరికి రాజధాని లేని రాష్ట్రం చేశారని విమర్శించారు. రాష్ట్రం తిరోగమనానికి కారణమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే పేద, మధ్య తరగతి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీతోనే మహిళలకు భద్రత, భరోసా, సంక్షేమం సాధ్యమని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా బతకాలంటే వైసీపీ అరాచక పాలనకు అంతం పలకాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

# పంటలు ఎండుతున్నా..పట్టించుకోని ప్రభుత్వం

- మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం (చైతన్యరథం) : ఉమ్మడి అనంతపురం జిల్లాలో పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వంలో ఎంతమాత్రం చలనం లేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఆశలతో పంటలు పెట్టి నిలువునా నష్టపోయిన రైతుల గురించి వైసీపీ ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. అవకాశమున్న చోట్ల రక్షక తడులి వ్వడానికి, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడానికి కనీస శ్రద్ధ చూపలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈఏడాది ఖరీఫ్ ఆరంభం నుంచీ వర్షాభావ పరిస్థితుల కారణంగా సకాలంలో విత్తనం పడలేదన్నారు. విత్తనం పడినా వానల్లేక పంటలు ఎండుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సమీపంలో నీటి సౌకర్యం ఉన్నప్పుడు రక్షక తడులిస్తే పంటలు బతికే వీలుంటుందన్నారు. అనంతపురం జిల్లాలో కొన్నిచోట్ల అర్డీటీ ఎకాలజీ సెంటర్ ద్వారా రక్షక తడులిస్తుండడం అహ్వానించదగ్గ పరిణామమన్నారు. అలాంటి ప్రయత్నాలు ప్రభుత్వం తరఫున ఎందుకు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. వర్షాలు రాక వ్యవసాయ బోర్లలో కూడా నీటి మట్టం తగ్గుతోందన్నారు. ఫలితంగా కొన్నిచోట్ల పండ్లతోటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. టీడీపీ పాలనలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు రక్షక తడుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విషయాన్ని కాలవ గుర్తు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రైతుల గురించి ఆలోచించే తీరిక లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఈఏడాది నెలకొని ఉన్న వ్యవసాయ సంక్షోభంపై.పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టి. రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ

- ఉదయగిరిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ
- బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి భారీగా టీడీపీలో చేరికలు



ఉదయగిరి (చైతన్యరథం): కొండాపురం మండలం గరిమెనపెంటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొల్లినేని వెంకట రామారావు పర్యటించారు. ఈ సందర్భంగా కంచుపాటి రణయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో వైసీపీకి చెందిన 100 కుటుంబాలు బొల్లినేని వెంకట రామారావు సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొండాపురం మండలంలో ఎక్కడా లేని అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. మరోసారి ప్రజల అశీర్వదిస్తే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి మాట్లాడుతూ... ప్రజావ్యతిరేక విధానాల వల్ల వైసీపీ కనుమరుగైపోతుందని ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రజలను నమ్మించి మోసం చేసిన విశ్వాస ఘాతకుడుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. నమ్మిన వారిని మోసం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. పరిశీలకులు వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు బొల్లినేని వెంకట రామారావుకి మెండుగా ఉన్నాయని, రెండోసారి ఎమ్మెల్యేగా ఆయనను బలపరిస్తే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరు వెంకటాద్రి నాయుడు అల్లిక మధు యూనిట్ ఇన్చార్జిలు పోలినేని రమేష్, కుంకుమోహన్ రావు, రామ్మోహన్, దాగంటి క్రిష్ణ, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నించిన సర్పంచ్‌పై దాడి చేస్తారా?

- కోకా ప్రకాష్ నాయుడుపై దాడికి పాల్పడటం దుర్మార్గం



చిత్తూరు (చైతన్యరథం) : పంచాయతీ నిధులు దారి మళ్లించడం దారుణమని, ఈ విషయంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కోకా ప్రకాష్ నాయుడుపై దాడికి పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. దాడికి పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నిధులు పక్కదారి పట్టించడాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుత నిరసన వ్యక్తం చేసిన సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడుపై పోలీసులు దాడికి పాల్పడటం దుర్మార్గమని, ఎమ్మెల్యే సమక్షంలోనే పోలీసులు దారుణంగా కొట్టడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలచే ఎన్నికైన సర్పంచికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి చట్టాన్ని దుర్వినియోగం చేయడం బాధాకరమని, ప్రజా సమస్యల్ని మండల సమావేశంలో ప్రస్తావించనియకుండా అడ్డుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన కిందరకు వస్తోందన్నారు. టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తే భయపడే వాళ్ళు ఇక్కడ ఎవరూ లేరని... టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల మళ్లింపు విషయంపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇచ్ఛాపురంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ

- కార్యక్రమం ప్రారంభించిన టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు

ఇచ్ఛాపురం (చైతన్యరథం) : బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురంలో టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు ఆధ్వర్యంలో శ్రేణులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన మినీ మానిఫెస్టోలోని పలు పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఈ పథకాలు అందుతాయన్నారు. 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం చేపడుతున్నాం. 45రోజుల పాటు టీడీపీ బృందాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ సందర్శించి సూపర్ సిక్స్ పథకాలను వివరించడానికి ప్రతి ఇంటికి వచ్చే టీడీపీ బృందాలను ఆదరించాలని, నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.



అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావ యాత్ర చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం పట్టణ/4మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, క్లస్టర్, యూనిట్, సెక్షన్, బూత్ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీతో ప్రజలకు భరోసా

- నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం) : తెలుగుదేశం అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందో వివరించేందుకే 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరిట నేటి నుంచి 45 రోజుల పాటు తాము ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం గుంటూరు 49వ డివిజన్‌లోని వేళాంగిణినగర్ నుండి పరిశీలకులు కనకాచారి, మద్దిరాల మ్యాని, తెలగతోటి సుధీర్‌లతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డివిజన్‌లోని ప్రజలను కలిసి, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంకు ఎంత లబ్ది చేకూరుతుందో వివరించి... ఈ పథకాల అమలుపై చంద్రబాబు సంతకంతో కూడిన హామీ పత్రాన్ని కోవెలమూడి రవీంద్ర అందజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో సహా నియోజకవర్గ ఇన్చార్జు అంతా 3 కోట్ల మందిని నేరుగా కలిసి ప్రజాచైతన్యం తీసుకొచ్చి ప్రజలకు నమ్మకం కలిగించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 45 రోజులలో నాయకులు మొత్తం,ప్రజలను కలవడమే లక్ష్యంగా 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం ముందుకు సాగుతుందని కోవెల మూడి రవీంద్ర తెలిపారు. నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని, ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివ రించి, టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం చేయనున్నామని కోవెలమూడి తెలిపారు.



# భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించిన మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్



తిరువూరు (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని 1,2,17,19,20, వార్డులలో మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ షూరిటీ బ్రాండ్లను ప్రజలకు తెదేపా ఇంచార్జీ శావల దేవదత్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య కస్టర్ ఇంచార్జ్ తాళ్ళూరి రామారావు, యూనిట్ ఇంచార్జీ దా సూరపనేని జయసింహా, కౌన్సిలర్లు అబ్దుల్ హుస్సేన్, నాళ్ళా సురేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి సింధు, శ్రీను, పిట్టా చైతన్య, ఇంజనీర్లు వాసు, బండి కృష్ణ, మాజీ కౌన్సిలర్ బండి మురళి, అబ్బాస్, చౌదరి, గోదా కేశవ్, గోదా రామశేఖర్, గోదా స్వామి, మోదుగు వెంకటేశ్వరరావు, షేక్ కరీం, మాధవచారి, పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## జే - టాక్స్ వసూళ్లలో నేతలు... అంధకారంలో జనం

- అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంపు... అప్రకటిత కరెంట్ కోతలు
- విద్యుత్ వ్యవస్థను నాశనం చేయడం వల్లే వర్షాకాలంలో కూడా కరెంటు కష్టాలు
- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతుంటే... ముఖ్యమంత్రి, మంత్రులు జే-టాక్స్ వసూళ్లలో మునిగితేలుతూ... విద్యుత్ కోతలతో ప్రజలను వేధిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా అప్రకటిత కరెంటు కోతలు విధిస్తూ వినియోగదారులకు పగలే చుక్కలు చూపిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో కూడా విద్యుత్ కోతలు పెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మిగిలి పోతారని మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అప్రకటిత కరెంటు కోతలతో నీరులేక నారుమళ్లు ఎండిపోవడం బాధాకరమన్నారు. మొలకదశలోనే ఎండిపోతున్న పంటలకు ఎవరు సమాధానం చెబుతారు.? ముఖ్యమంత్రి, మంత్రులు దీనికి ఏం సమాధానం చెబుతారు? అని నిలదీశారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేయడం వల్లే వర్షాకాలంలో కూడా కరెంటు కష్టాలు నెలకొన్నాయని, ప్రక్క రాష్ట్రాలకు విద్యుత్ అమ్మే పరిస్థితి నుంచి ప్రక్క రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసే స్థాయికి రాష్ట్రాన్ని దిగజార్చారని మండిపడ్డారు.

నాడు ప్రతిపక్ష నాయకుడిగా విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన జగన్... తన లూఠీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారని, కమీషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారని అన్నారు. అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారో చెప్పాలన్నారు. స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ. 12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారని, ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధిగమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనని, రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్ లోటును 100 రోజుల్లో అధిగమించిన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కుల ఏర్పాటు చేసి, 7 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సాధించి రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది ఏమిలేదని, పీపీఏలు రద్దు చేసి సోలార్ పార్కులపై దాడులు చేయించడంతోనే రాష్ట్రంలో ప్రస్తుత అప్రకటిత విద్యుత్ కోతలకు కారణమన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టడం రైతు మెడకు ఉరి వేయడమేనని, వెంటనే మోటార్లకు మీటర్లు ఉపసంహరించుకోవాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఒప్పందాలపై విచారణకు ఆదేశిస్తామని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.



శ్రీశైల దేవస్థానం శ్రీ లలితాంబిక షాపింగ్ కాంప్లెక్స్ అగ్ని ప్రమాద ఘటనను పరిశీలించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, తన వంతు సహాయంగా రూ.1.40 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి, రెండేళ్ల పాటు అద్దె మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఏపీకి మంచి రోజులు రావాలంటే..

# చంద్రబాబు రావాల్సిందే..!

- అన్ని వర్గాలకు న్యాయం చేసేలా చంద్రబాబు ప్రణాళికతో ఉన్నారు
- మీ భవిష్యత్ కు చంద్రబాబు గ్యారెంటీగా ఉంటారు.. పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) : జగన్ పాలనలో అస్తవ్యస్తంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు రావాలంటే... చంద్రబాబు మళ్లీ సీఎం కావాల్సిందేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు ష్యూరిటీ -భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాములాయి గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులతో కలసి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మొదలు పెట్టారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ.. ప్రస్తుతం ఏం పథకాలు వస్తున్నాయి.. ఎంత మేర లబ్ధి జరుగుతోందన్నది ఆరా తీశారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చాక అందే పథకాలు.. వాటి వలన కలిగే లబ్ధిని కూడా వివరించారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఎక్కడ చూసినా పథకాల్లో కోతలు పెడుతోందని.. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇలాంటి పరిస్థితి ఉండదని సునీత స్పష్టం చేశారు. టీడీపీ ఇటీవల ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టో ద్వారా ఆరు అద్భుతమైన పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.

ఇది అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక చేశారని.. కచ్చితంగా ఇది ప్రజల జీవితాల్లో మార్పు తెస్తుందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఏదైనా ఒక పథకం చెప్పారంటే.. కచ్చితంగా అన్నీ ఆలోచించే ప్రకటిస్తారన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసే విధంగా పథకాలు ఉంటాయన్నారు. 1వ తేది నుంచి 45రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. టీడీపీ శ్రేణులు ప్రతి ఇంటికి వస్తారని.. ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇది కచ్చితంగా మీ కోసం చేస్తున్న కార్యక్రమం అని.. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా మేము అధికారంలోకి వచ్చాక ఎంత లబ్ధి చేకూరుతుందన్నది ముందే చెబు తున్నామన్నారు.

## కాకినాడలో జోన్-2 సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



కాకినాడ (చైతన్యరథం) : గ్రామీణం తిమ్మాపురం పంచాయతీ అచ్చంపేట కూడలిలోని మీసాల రాజు ప్రాంగణంలో నేడు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో జరగనున్న టీడీపీ జోన్-2 సమావేశం ఏర్పాట్లను టీడీపీ నేతలు బండారు సత్యనారాయణమూర్తి, జ్యోతుల నవీన్‌తో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... చంద్రబాబు రెండో విడత పర్యటనలో భాగంగా తొలుత జోన్-2 సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జోన్-2 పరిధిలోని 36 అసెంబ్లీ స్థానాల నుంచి నాయకులు హాజరవుతారని.. ఒక్కో నియోజకవర్గం నుంచి 70-100 మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయమై చంద్రబాబు అవగాహన కల్పిస్తారని చెప్పారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, సాధికార సారథులకు చంద్రబాబు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఓటరు జాబితా పరిశీలన, హౌస్ మ్యాపింగ్, ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలపై కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారని బండారు సత్యనారాయణమూర్తి వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ అక్రమాలతో పాటు నాలుగున్నరేళ్లలో తెదేపా శ్రేణులపై పెట్టిన కేసులపై కూడా చర్చిస్తారని అన్నారు. జంగారెడ్డిగూడెంలో లోకేశ్ దిష్టిబొమ్మను ఊరేగించడం ఏంటని.. జగన్ దిష్టిబొమ్మలను టీడీపీ నేతలు ఊరేగించలేరా? అని ప్రశ్నించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయం జగన్ గుర్తించుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ మాట్లాడిన దానికి మించి టీడీపీ నేతలెవరూ మాట్లాడలేదని.. జగన్ కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈరోజు జగన్ ఏం చేస్తున్నారో.. అధికారం కోల్పోయిన మరుక్షణం జగన్‌రెడ్డికి అదే జరుగుతుందన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం చివరి దశకు చేరిందని.. ఇప్పటికైనా దుర్మార్గపు ఆలోచనలు మానేయాలని.. చంద్రబాబు, లోకేశ్‌కు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని.. అది చూసైనా జగన్ తన దుర్బుద్ధి, దుర్మార్గపు ఆలోచనలు మార్చుకోవాలని సూచించారు. అతి తక్కువ సమయంలో ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రుల్లో జగన్ ఉండబోతున్నారని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో లోకేశ్ ముందు వరుసలో ఉండబోతున్నారని, ఇప్పటికైనా జగన్ తీరు మార్చుకోవాలని.. లేకపోతే ప్రజలే తరిమికొడతారని టీడీపీ నేతలు ప్రత్తిపాటి పుల్లారావు, జ్యోతుల నవీన్ హెచ్చరించారు.

## పేద వర్గాల ప్రజల ఆర్థిక పరిపుష్టి, రక్షణ కోసమే బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

- కార్యక్రమాన్ని ప్రారంభించిన కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): వైసీపీ మాఫియా రాజ్యంలో మీ భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తు నాశనమైంది. సైకో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. ఈ పరిస్థితుల్లో మీ అందరి సహకారంతో నవ్యాంధ్రలో వెలుగులు నింపడానికి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం చేపడుతున్నాం. ఈ కార్యక్రమానికి మీ భాగస్వామ్యం, సహకారం ఇవ్వాండి' అని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ నియోజకవర్గ ప్రజల్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలో 1వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వైసీపీ భస్మాసుర పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని, రైతులకు గిటుబాటు ధరలతో పాటు, పెట్టుబడి సాయం లేదన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు లేక యువత పొరుగు రాష్ట్రాలకు వలసపో తున్నారు. నిరుద్యోగం పెరిగిపో యింది. ప్రభుత్వ పెద్దల దోపిడీతో పేదలు మరింత పేదలయ్యారు. ఈ పరిస్థితుల్లో పేద వర్గాల ప్రజల ఆర్థిక పరిపుష్టి, రక్షణ కోసం భవి ష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా కొన్ని సంక్షేమ పథకాలు ప్రకటించడం జరిగిందని... ఈ సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ అవగాహనపై శిక్షణా కార్యక్రమం

- గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

గురజాల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని వల్లెల గార్డెన్స్ నందు గురజాల నియోజవర్గంలోని మండల/పట్టణ పార్టీ అధ్యక్షులకు మరియు క్లస్టర్/ యూనిట్/బూత్ ఇన్చార్జిలకు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై పార్టీ కార్యాలయం నుండి వచ్చిన శ్రీనివాస్ అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల/పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్/యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగానే పోటీ

## కన్వీనర్ లేకుండానే సమన్వయ కమిటీ- సీట్ల సర్దుబాటు ప్రక్రియ తక్షణమే ప్రారంభం - ఇండియా కూటమి కీలక నిర్ణయాలు




ముంబై : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు కలిసే పోటీ చేయాలని 'ఇండియా' కూటమిలోని పార్టీలు తీర్మానించాయి. ముంబయిలో శుక్రవారం జరిగిన కమిటీ సమావేశంలో కూటమిలోని పార్టీలు ఈ మేరకు తీర్మానం చేశాయి. ఇందులో భాగంగా 14 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కూటమికి సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకొనే కమిటీగా ఇది వ్యవహరించనుంది. అయితే ఈ కమిటీకి కన్వీనర్‌ను ప్రకటించలేదు. వివిధ రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ తక్షణమే ప్రారంభించనున్నట్లు ఈ మేరకు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. సహకార స్ఫూర్తితో త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది. సెప్టెంబర్ 30 నాటికి సీట్ల సర్దుబాటు చేసే అంతాన్ని పూర్తి చేసేలా పనిచేయనున్నట్లు సమాచారం.

**సమన్వయ కమిటీ సభ్యులు వీళ్లే..**

'ఇండియా' కూటమి సమన్వయ కమిటీలో కాంగ్రెస్ నుంచి కేసీ వేణుగోపాల్, ఎన్సీపీ నేత శరద్ పవార్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆర్జేడీ నుంచి తేజస్వీ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నుంచి అభిషేక్ బెనర్జీ, శివసేన నుంచి సంజయ్ రౌత్, జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్, ఆప్ నేత రాఘవ్ చద్దా, సమాజ్ వాదీ పార్టీ నుంచి జావేద్ అలీ ఖాన్, జేడీయూ నుంచి లలన్ సింగ్, సీపీఐ నేత డీ రాజా, నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఒమర్‌అబ్దుల్లా, పీడీపీ నుంచి మెహబూబా ముఫ్తీ ఉన్నారు. ఈ అత్యున్నత నిర్ణాయక కమిటీ తక్షణమే సీట్ల పంపకాలపై కసరత్తు ప్రారంభించ నుంది.

**కొత్త నినాదం**

'జుడేగా భారత్, జీతేగా ఇండియా' నినాదంతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది. భాగస్వామ్య పార్టీల కమ్యూనికేషన్స్, మీడియా వ్యూహాలను సమన్వయం చేసుకోవాలని, ఈ ప్రచార కార్యక్రమాలను స్థానిక భాషల్లో నిర్వహిం చాలని నిర్ణయించింది. దేశంలోని ప్రజా సమస్యలపై వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు.

అక్టోబరు 2నాటికి మేనిఫెస్టోను సిద్ధం చేయాలని టీఎంసీ చీఫ్ మమత బెనర్జీ ఈ సమావేశంలో కోరారు. అయితే ఈ కూటమి లోగో ఖరారు, అధికార ప్రతినిధుల నియామకాలు జరగవలసి ఉంది.

ఇండియా కూటమి పక్షాల మొదటి సమావేశం పాట్నాలో, రెండో సమావేశం బెంగళూరులోనూ జరిగిన సంగతి తెలిసిందే. ముంబైలో జరిగిన మూడో సమావేశంలో పాల్గొన్నవారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీటీ ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఆప్ చీఫ్ కేజ్రీవాల్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, ఆర్ఎల్డీ నేత జయంత్ చౌదరి, నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాటీ పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, సీపీఎం నేత సీతారామ్ ఏచూరి, సీపీఐ నేత డీ రాజా, సీపీఎంఎల్ నేత దీపాంకర్ భట్టాచార్య, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఉన్నారు

**కూటమిని ఓడించడం బీజేపీ వల్ల కాదు: రాహుల్**

కూటమి ఐక్యత అసాధ్యమని బీజేపీ విమర్శలు చేస్తోందని, కానీ వారి అంచనాలు తారుమారు చేస్తూ తమలో ఏకాభిప్రాయం కుదరిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ముంబైలో జరిగిన రెండు రోజుల సమావేశం అనంతరం కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ... రెండ్రోజుల సమావేశంలో రెండు పెద్ద నిర్ణయాలు తీసుకున్నామని రాహుల్ వివరించారు. 14 మంది సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు, సాధ్యమైనంత త్వరగా సీట్ల పంపకాలకు సంబంధించిన చర్చలు, నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించడం వీటిలో కీలకమని చెప్పారు. తొలి రెండు సమావేశాలు నాయకుల మధ్య చక్కటి అవగాహన ఏర్పడడానికి దోహదపడ్డాయని, అంతా ఒకేమాటపై కలిసికట్టుగా పోరాడాలనే సంకల్పాన్ని చాటిచెప్పాయని చెప్పారు. విభేదాలు అనేవి సహజమే అయినా, వాటిని నాయకులంతా కలిసికట్టుగా పక్కనపెట్టి ముందుకు వెళ్లాలనే పట్టుదలతో ఉండటం తనను విశేషంగా ఆకట్టుకుందని చెప్పారు. తమ కూటమిని ఓడించడం బీజేపీ వల్ల కాదన్నారు. తమ కూటమి 60 శాతం భారతీయులకు ప్రతీక అన్నారు. సీట్ల పంపకం ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. తామంతా ఒక్కటైతే కనుక బీజేపీ వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోను గెలవలేదన్నారు. తాము అభివృద్ధి ప్రాతిపదికన ముందుకు సాగుతామన్నారు. భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని, ఇది లడఖ్‌లో ప్రతి వ్యక్తికి తెలుసునని చెప్పారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమన్నారు.

అదానీ గ్రూపుపై చేసిన తాజా ఆరోపణలపై రాహుల్ మాట్లాడుతూ, ప్రధానమంత్రికి, ఒక నిర్దిష్ట వ్యాపారవేత్తకు ఉన్న సంబంధం ప్రతి ఒక్కరూ చూశారని, ఇదే విషయాన్ని తాను నిన్న కూడా ప్రస్తావించానని అన్నారు. జీ-20 సమావేశం జరుగనున్న తరుణంలో ప్రధాని తన విశ్వసనీయత చాటుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. దేశంలోని పేద ప్రజల సొమ్ములను కొద్ది మందికి మళ్లించడమే మోదీ ప్రభుత్వం ఐడియాగా ఉందని ఆరోపించారు.

**ఇస్రోను అభినందిస్తూ తీర్మానం**

చంద్రయాన్-3 విజయవంతమైన నేపథ్యంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)ను అభినందిస్తూ ఇండియా కూటమి ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఇస్రో సాధించిన విజయాలు దేశానికి గర్వకారణమని, ఆ సంస్థలో పని చేసిన, చేస్తున్నవారందరికీ అభినందనలని తెలిపింది. ఇస్రో శక్తి, సామర్థ్యాలను నిర్మించి, విస్తరించి, పటిష్టం చేయడానికి ఆరు దశాబ్దాలు పట్టిందని పేర్కొంది. చంద్రయాన్-3 ప్రపంచాన్ని అబ్బురపరచిందని తెలిపింది. ఆదిత్య ఎల్-1 ప్రయోగం కోసం ప్రపంచం ఆత్రుతగా ఎదురుచూస్తోందని, ఇస్రో సాధిస్తున్న అసాధారణ విజయాలు సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని బలోపేతం చేస్తాయని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో యువతకు ప్రేరణగా నిలుస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## జంటహత్యల కేసులో 28 ఏళ్ల తర్వాత మాజీ ఎంపీకి జీవిత ఖైదు



బీహార్ : 28 ఏళ్ల కింద బీహార్‌లో జరిగిన ఘటనకు ఆర్జేడీ నేత, మాజీ ఎంపీ ప్రభునాథ్ సింగ్‌కు జీవిత ఖైదు విధించింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు జరిగిన జంట హత్యల కేసులో ప్రభునాథ్ సింగ్‌ను దోషిగా తేల్చినా.. సుప్రీంకోర్టు తాజాగా శుక్రవారం శిక్ష విధించింది. దీంతో ప్రభునాథ్ సింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ పాట్నా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గత నెల సుప్రీంకోర్టు కొట్టి వేసింది. అయితే తీర్పును ఇన్ని రోజులు రిజర్వ్‌లో ఉంచిన సర్వోన్నత న్యాయస్థానం.. తాజాగా శిక్ష ఖరారు చేసింది. శిక్షతో పాటు మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని అందించాలని బీహార్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. 1995 లో బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రభునాథ్ సింగ్ పోటీ చేశారు. అయితే పోలింగ్ జరుగుతున్న సమయంలోనే సరణ్ జిల్లాలోని చాప్రా ప్రాంతంలో కాల్పుల ఘటనలు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే తాను చెప్పినట్లుగా ఓటు వేయలేదన్న కారణంతో ప్రభునాథ్ సింగ్ ఈ కాల్పులు జరిపించారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభునాథ్ సింగ్‌పై కేసు నమోదు కాగా.. 28 ఏళ్లుగా విచారణ జరుగుతోంది. అయితే సుదీర్ఘంగా జరిగిన విచారణలో సరైన సాక్ష్యాలు లేవని ప్రభునాథ్‌ను నిర్దోషిగా తేల్చుతూ 2008 డిసెంబర్‌లో ట్రయల్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత 2012 లో పాట్నా హైకోర్టు కూడా ప్రభునాథ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. దీంతో హైకోర్టు తీర్పును మృతుల కుటుంబసభ్యులు సుప్రీంలో సవాల్ చేయగా.. ఆయనకు జీవిత ఖైదు విధించింది. మరోవైపు.. 1995లో జరిగిన ఎన్నికల్లో ప్రభునాథ్‌పై గెలిచిన ఎమ్మెల్యే అశోక్ సింగ్ కూడా హత్యకు గురయ్యారు. ఆ కేసులోనూ ప్రభునాథ్ దోషిగా తేలడంతో 2017లో హజారీబాఘ్ కోర్టు ఆయనకు జీవిత ఖైదు విధించింది. గతంలో జనతాదళ్, జనతాదళ్ యునైటెడ్ పార్టీల్లో ఉన్న ప్రభునాథ్.. ఆ తర్వాత ఆర్జేడీలో చేరారు. ప్రభునాథ్.. 2 సార్లు ఎమ్మెల్యే, 4 సార్లు ఎంపీగా గెలిచారు.

## కేంద్ర మంత్రి ఇంట్లో తూటా గాయంతో యువకుడు మృతి

**- మృతదేహం పక్కన మంత్రి కొడుకు తుపాకీ..!**



లక్నో: కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ ఇంట్లో ఓ యువకుడు తలకు తూటా గాయంతో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మృత దేహం పక్కన మంత్రి కుమారుడు వికాస్ కిషోర్ పేరుతో లైసెన్స్ ఉన్న తుపాకీ ఉంది. లక్నో నగరానికి సమీపంలోగల ఠాకూర్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెగారియా గ్రామంలో గల మంత్రి నివాసంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు వినయ్ శ్రీవాస్తవ మంత్రి కుమారుడు వికాస్ కిషోర్‌కు స్నేహితుడుగా పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్రైమ్ బ్రాంచ్ పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా ప్రాంతానికి వెళ్లి ఆధారాలను సేకరించాయి. మంత్రి కుమారుడు వికాస్ కిషోరే తన స్నేహితుడు వినయ్ శ్రీవాస్తవను కాల్చిచంపి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ మంత్రి మాత్రం ఘటన జరిగిన సమ యంలో తన కొడుకు వికాస్ కిషోర్ ఇంట్లో లేడని చెబుతున్నాడు. మరోవైపు బాధితుడి కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటాడని, నేరస్తులు ఎవరైనా వారికి శిక్ష పడేలా చూస్తానని మంత్రి కౌశల్ కిషోర్ వ్యాఖ్యానించాడు. కేసు దర్యాప్తు చేపట్టిన ఠాకూర్‌గంజ్ పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

## చెస్ ప్రజ్ఞకు ప్రధాని అభినందనలు

**- ప్రజ్ఞానందని చూసి గర్విస్తున్నానని మోదీ ట్వీట్**



ఢిల్లీ : చెస్ ప్రపంచ కప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానందను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. మోడీ పిలుపు మేరకు ప్రజ్ఞా, అతని తల్లిదండ్రులను ప్రధాని ఆయన నివాసానికి వెళ్లారు. ఏ సందర్భంగా చెస్ మేధావిని అభినందించిన ప్రధాని అతని తల్లిదండ్రులతో అప్యాయంగా మాట్లాడారు. వారితో దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తన ఇంటికి విశిష్ట అతిథులు వచ్చారని పేర్కొన్నారు. 'ప్రజ్ఞానందను అతని కుటుంబంతో సహా కలుసు కోవడం చాలా ఆనందంగా ఉంది. పట్టుదల, తపనకు నిదర్శనం ప్రజ్ఞానంద. నిన్ను చూసి గర్విస్తున్నా' అని పేర్కొన్నారు. మరోవైపు ప్రజ్ఞానందపై ప్రశంసలతో పాటు , ప్రోత్సాహకాల వర్షం కూడా కురుస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రోత్సాహక బహుమతి కింద రూ. 30 లక్షల నజరానా అందించారు. ఇక వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా అతని తల్లిదండ్రులకు ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ప్రకటించారు. ఈ ప్రత్యేక బహుమతిపై యంగ్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద స్పందిస్తూ..ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు. కృతజ్ఞతలు తెలియజేయడానికి తనకి మాటలు కూడా రావటం లేదాని, ఈవీ కారు కొనడం నా తల్లిదండ్రుల చిరకాల కల, ఆ కలను నిజం చేసినందుకు ఆనంద్ మహీంద్రా సారుకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. అయితే ప్రజ్ఞానంద ట్వీట్ కు ఆనంద్ మహీంద్రా ప్రతిస్పందనగా కార్ల తయారీదారు యొక్క అంతిమ లక్ష్యం ..కష్టమర్ల కలలను నేరవేర్చడమే అన్నారు.

# లూనా25తో చంద్రుడిపై 10మీటర్ల గొయ్యి

రష్యా ప్రయోగించిన లూనా-25 మిషన్ చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండ్ అయ్యే సమయంలో గత నెల ఆగస్టు 19న అదుపుతప్పి చంద్రుడిపై కూలిపోయిన తెలిసిందే.. అయితే ఈ మిషన్ విఫలం కావడం వల్ల అది కూలిపోయిన ప్రదేశంలో చంద్రుడిపై పది మీటర్ల వెడల్పుతో గొయ్యి ఏర్పడిందని ఎల్ ఆర్ ఓ పంపిన చిత్రాల ద్వారా ఈ విషయం తెలుస్తోందని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా వెల్లడించింది. గత నలభై ఏడేళ్లలో రష్యా తొలి మూన్ మిషన్ ఇది. లూనా 25 మిషన్ కూలిన ప్రదేశంలో కొత్త గొయ్యి కనిపిస్తోందని, కొత్త క్రేటర్ సుమారు 10 మీటర్ల వ్యాసం కలిగిఉందని పేర్కొంది. కొత్తగా ఏర్పడిన బిలం సరిగ్గా లూనా 25 మిషన్ ఇంపాక్టెడ్ పాయింట్‌కు దగ్గరగా ఉందని తెలిపింది. అలాగే ఈ గొయ్యి సహజంగా ఏర్పడినట్లుగా లేదని, మిషన్ విఫలమైనందు వల్ల ఏర్పడినట్లుగానే ఉందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.



లూనా 25 మిషన్ విఫలం కావడానికి కారణాలు తెలుసుకునేందుకు రష్యా ప్రత్యేక ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎన్నో మూన్ మిషన్స్ ఫెయిల్ అయినప్పటికీ ఈ మిషన్ విఫలమవ్వడం పట్ల రష్యా స్పేస్ ఏజెన్సీ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగాలు, వ్యోమగాములను పంపడంపై రష్యా ముందుండేంది. గతంలో 1957లో మొట్టమొదటగా భూమి కక్ష్యలోకి స్పుత్నిక్ 1 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టినప్పుడు, 1961లో సోవియట్ యూనియన్‌కు చెందిన యూరీ గగారిన్‌ను అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించినప్పుడు రష్యా స్పేస్ ఏజెన్సీ ప్రపంచంలోనే టాప్‌లో ఉండేది. రష్యా మూన్ మిషన్ ఫెయిల్ అయిన కొన్ని రోజుల్లోనే భారత్ పంపిన చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధృవంపై సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. దీంతో చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండర్‌ను దింపిన తొలి దేశంగా భారత్ చరిత్రకెక్కింది. మన ఇస్రోపై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు కురిపించారు. దీంతో మన దేశ కీర్తిప్రతిష్ఠలు మరింత పెరిగాయి. గతంలో చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండింగ్ విషయంలో విఫలమైన సంగతి తెలిసిందే. కాగా ఇప్పుడు పకడ్బంధీగా మిషన్ ఫెయిల్ అవ్వకుండా ఉండేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రవేత్తలు విజయవంతంగా విక్రమ్ ల్యాండర్‌ను మూన్‌పై దించారు. అందులోని రోవర్ చంద్రుడిపై తిరుగుతూ ఫొటోలు పంపిస్తోంది. ఎంతో ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తోంది.

## జార్జియా ఎన్నికల కేసులో ట్రంప్ నిర్దోషి



జార్జియా ఎన్నికల మోసం కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్దోషి అని, వచ్చే వారం కోర్టుకు హాజరయ్యే హక్కు ను వదులుకున్నారు. రాష్ట్ర 2020 ఓట్ల ఫలితాలను తారుమారు చేసేందుకు కుట్ర పన్నారని అభియోగాలు మోపిన 19 మందిలో ట్రంప్ కూడా ఉన్నారు. ట్రంప్ ఎటువంటి తప్పు చేయలేదని పదేపదే ఖండించారు, ఈ కేసును రాజకీయంగా ప్రేరేపించారని అభివర్ణించారు. మొత్తంగా, ట్రంప్ ఆ రాష్ట్రంలో 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తిప్పికొట్టడానికి జార్జియా అధికారులపై ఒత్తిడి తెచ్చినందుకు - రాకెట్‌తో సహా 13 నేర గణనలను ఎదుర్కొంటారు. గురువారం దాఖలు చేసిన కోర్టు పత్రంలో, మిస్టర్ ట్రంప్ ఆరోపణల యొక్క స్వభావాన్ని, కోర్టుకు హాజరయ్యే తన హక్కును పూర్తిగా అర్థం చేసుకున్నట్లు చెప్పారు. 2024 రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వానికి ప్రస్తుత ఫ్రంట్ రన్నర్ అయిన ట్రంప్, అతని మునుపటి మూడు విచారణలలో ప్రతి ఒక్కదానిలో కనిపించారు.

## పాకిస్తాన్‌లో రూ.300 దాటిన పెట్రోల్ ధర

**- పలుచోట్ల నిరసనలు**



అత్యధిక కరెంట్ బిల్లులతో పాకిస్తాన్ ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. అక్కడి ప్రభుత్వం గురువారం అర్థరాత్రి పెట్రోల్, డీజిల్ ధరలను 14 రూపాయలకుపైగా పెంచింది. దీంతో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.305.36, ఉండగా హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కు చేరుకుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధరల పెరుగుదల, మారకపు ధరల వ్యత్యాసాల కారణంగా పెంచినట్లు అక్కడి ఆర్థిక విభాగం అధికారులు చెబుతున్నారు. పాకిస్తాన్ కరెన్సీ విలువ రోజురోజుకు పడిపోతున్న నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ కూడా వడ్డీరేట్లను పెంచింది. ఇప్పటికే దిగుమతి పరిమితుల సడలింపు తర్వాత కరెన్సీ ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది.

మరోవైపు అంతర్జాతీయ ద్రవ్య నిధి 3 బిలియన్ డాలర్ల స్టాండ్‌బై ఏర్పాటు కోసం చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అక్కడి మార్కెట్‌లో రూపాయి రూ.15కు పైగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో నవంబరులోగా జరగబోయే జాతీయ ఎన్నికలకు చాలా ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్తాన్ చరిత్రలో ఈ రేంజ్ లో రేట్లు పెరగడం ఇదే మొదటిసారి అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే విద్యుత్ రేట్లు పెంచిన నేపథ్యంలో పలుచోట్ల స్థానికులు నిరసనలు కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో మళ్లీ ఇంధన ధరలు పెంచడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పాకిస్థాన్‌లో ఆర్మీపై ఆత్మాహుతి దాడి.. 9 మంది మృతి

**- 17 మంది గాయపడ్డారు**



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మాలి ఖేల్ ప్రాంతంలో జరిగిన ఆత్మా హుతి దాడిలో తొమ్మిది మంది సైనికులు మరణించగా, 17 మంది గాయపడ్డారు. భద్రతా బలగాల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని మోటర్‌బైక్‌పై వెళుతున్న ఆత్మా హుతి బాంబర్ ఈ దాడికి పాల్పడ్డాడని పోలీసు వర్గాలు తెలిపాయి. సరిహద్దుకు 61 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్థాన్ లోని బన్నూ జిల్లాలో మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకున్నాడని ఆర్మీ మీడియా విభాగం తెలిపింది. రెండు సంవత్సరాల క్రితం పొరుగున ఉన్న అఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పాకిస్తాన్ తీవ్రవాదంలో నాటకీయ పెరుగుదలను చూసింది, సరిహద్దు ప్రాంతాలలో దాడులు పెరుగుతూ ఉన్నాయి. కఠినమైన సరిహద్దు ప్రాంతం చాలా కాలంగా తీవ్రవాద కార్యకలాపాలలో నివశించే తేనెటీగలుగా ఉంది, పాకిస్తాన్ యొక్క స్వదేశీ తాలిబాన్ గ్రూప్, తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ వంటి కరడుగట్టిన సంస్థలు గుర్తించకుండా మరియు దాడులను నివారించడానికి ఎక్కువగా పోలీసు లేని సరిహద్దును ఉపయోగిస్తున్నాయి. తాత్కాలిక ప్రధాని అన్వర్-ఉల్-హక్ కాకర్ ఈ సంఘటనను పిరికి ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు, దురదృష్టకర సంఘటనపై తన సంతాపాన్ని తెలియజేశారు.

## వివేక్ రామస్వామి రష్యాకు బంపరాఫర్.. కానీ ఒక కండీషన్!

అమెరికాలోని ప్రతిపక్ష రిపబ్లికన్ల పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న వివేక్ రామస్వామి తాజాగా రష్యాకు ఒక బంపరాఫర్ ప్రకటించాడు. ఒకవేళ తాను అమెరికా అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగుపెడితే.. ఉక్రెయిన్, రష్యా మధ్య ప్రస్తుతమున్న నియంత్రణ రేఖను అలాగే ఉండేలా చేస్తానన్నారు. అంతేకాదు.. నాటోలోకి ఉక్రెయిన్‌ని అనుమతించబోమని, రష్యాపై విధించిన ఆంక్షల్ని కూడా ఎత్తివేస్తామని పేర్కొన్నారు. అయితే.. ఇవన్నీ జరగాలంటే మాత్రం చైనాతో సైనిక కూటమి నుంచి రష్యా వైదొలగాల్సి ఉంటుందని వివేక్ ఒక కండీషన్ పెట్టారు.

చైనా విసురుతున్న సవాళ్లను ఎదుర్కోవాలంటే రష్యాను, చైనా నుంచి దూరం చేయాలని అభిప్రాయపడ్డారు. తాను ఎన్నికైతే ఒప్పందం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకుంటానని రామస్వామి గురువారం మీడియాతో అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఉక్రెయిన్-రష్యాల మధ్య ప్రస్తుతం నియంత్రణ రేఖ ఉండేలా చేస్తానని, నాటోలోకి ఉక్రెయిన్‌ను అనుమతించబోనని, రష్యాపై ఆంక్షలను ఎత్తేస్తానని, అయితే ఇవన్నీ జరగాలంటే రష్యా,



చైనాతో సైనిక కూటమి నుంచి వైదొలగాల్సి ఉంటుందని వివేక్ రామస్వామి ఓ కండిషన్ విధించారు. తాను ప్రెసిడెంట్ అయితే పుతిన్‌తో చేసుకునే ఒప్పందం అమెరికా ప్రయోజనాలను మెరుగుపరుస్తుందని అన్నారు. తద్వారా యూఎస్‌ఏ గెలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఎలా ఆపుతారని ప్రశ్నించిన సమయంలో రామ స్వామి ఈ వ్యాఖ్యలు చేశారు. 38 ఏళ్ల మల్టీ మిలి యనీర్ బయోటెక్ వ్యవస్థాపకుడైన రామస్వామి రిపబ్లిక్ పార్టీ తరుపున ప్రెసిడెంట్ బరిలో ఉన్నారు. రష్యా-చైనా కూటమి అమెరికాకు అతిపెద్ద ముప్పని, అయితే 1972లో నిక్సన్ చేసినట్లే తాను చేస్తానని అన్నారు. నార్డ్ స్ట్రీమ్ పై దాడి చేయడం ద్వారా, రష్యాపై ఆంక్షలు విధిం చడం ద్వారా అమెరికా, రష్యాని వెస్ట్రన్ దేశాల నుంచి దూరం చేసిందని అన్నారు. కాబట్టి మనం రష్యాతో ఆర్థిక సంబంధాలు తిరిగి తెరవగలిగితే, చైనా నుంచి రష్యాను దూరం చేయవచ్చని అన్నారు. ఇదిలా ఉంటే ఇరాన్ పై అమెరికా సైనిక బలగాన్ని ఉపయోగించడాన్ని తాను వ్యతిరేకిస్తు న్నట్లు రామస్వామి అన్నారు. ఇదిలా ఉంటే రామ స్వామి అభిప్రాయాలపై నిక్కీ హేలీ మండిపడ్డారు. ఇరాన్‌లోని మతోన్మాద టెర్రరిస్టు పాలన 'డెత్ టూ అమెరికా' అని పిలుస్తోందని, ఈ విషయంలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతు ఉంటుందని, అమెరికాకు ఇజ్రాయిల్ స్నేహితుడని నిక్కీహేలీ అన్నారు. ఇజ్రాయిల్‌ని పూర్తిస్థాయిలో రక్షించుకోవాలని, బలంగా ఉండేలా చూసుకోవాలని ఆమె అన్నారు.

## సింగపూర్ అధ్యక్ష రేసులో భారత సంతతికి చెందిన ధర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు

సింగపూర్: సింగపూర్ అధ్యక్ష ఎన్నికల్లో 85 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. దేశంలోని 1,264 పోలింగ్ స్టేషన్లలో దాదాపు 23 లక్షల మందికిపైగా సింగపూర్ వాసులు శుక్రవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన ముగ్గురు అభ్యర్థుల్లో భారత సంతతికి చెందిన మాజీ మంత్రి ధర్మాన్ షణ్ముగ రత్నం (66) కూడా ఉన్నారు. తనకు సింగపూర్ వాసులు అండగా నిలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సింగపూర్‌లో జన్మించిన భారత సంతతికి చెందిన తదుపరి అధినేతగా మాజీ మంత్రి ధర్మన్ షణ్ముగరత్నం ఆశించే త్రిముఖ పోటీని నిశితంగా పరిశీలించిన దేశంలో ఒక దశాబ్దానికి పైగా



జరిగిన మొదటి అధ్యక్ష ఎన్నికల్లో సింగపూర్ వాసులు పెద్ద సంఖ్యలో ఓటు వేశారు.

రెండు దశాబ్దాలకు పైగా అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) నుంచి వివిధ మంత్రి పదవుల్లో పనిచేశారు. 2011-2019 మధ్య సింగపూర్ ఉప ప్రధానమంత్రిగా సేవలు అందించారు. ఆ దేశ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకుగానూ ఈ ఏడాది జూలైలో ప్రజా, రాజకీయ పదవులకు ధర్మాన్ రాజీనామా చేశారు. సింగపూర్కు గతంలో ఇద్దరు భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు అధ్యక్షులుగా సేవలందించారు. తమిళ సంతతికి చెందిన సెల్లపన్ రామనాథన్ 2009లో సింగపూర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కేరళ సంతతికి చెందిన దేవన్ నాయర్ 1981 నుంచి 1985 వరకు సింగపూర్ మూడో అధ్యక్షుడిగా పనిచేశారు.